




తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి :04 సంచిక : 349 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ మంగళవారం జులై 15 2025


## హెచ్చరికలు ఫస్ట్...

# పెనాల్టీలు నెక్ట్స్



-ఆర్టీజీఎస్ పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష

-డేటా లేక్, డేటా అనుసంధానంపై చర్చ

-నేరాలు జరగకుండా చూడాలని సూచన

నేరాలు జరిగాక కట్టడి చేయడమే కాదు.. జరగకుండా చూసుకోవాలి.. ప్రమాదాలు జరిగాక స్పందించడం కాదు.. ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆర్టీజీఎస్ పనితీరుపై సోమవారం నాడు రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. వాట్సాప్ గవర్నెన్స్, డేటా లేక్, డేటా అనుసంధానం వంటి అంశాలపై చర్చించారు. అనుమానితులను గుర్తించే ఫేషియల్ రికగ్నేషన్ వ్యవస్థ పని తీరు మీద అధికారులు డెమో ఇచ్చారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "నేరగాళ్ల భరతం పట్టేందుకు టెక్నాలజీని వినియోగించుకోవడం మంచిదే. అయితే నేరం జరిగిన తర్వాత వారిని ట్రేస్ చేసి.. ఆ తర్వాత వారికి శిక్షలు పడేలా చేయడంతో పాటు.. అసలు నేరాలు జరగకుండానే చూడాలి.

## మంగళగిరిని గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు

# వంద రోజుల ఛాలెంజ్!

మంగళగిరిలో చెత్త తరలింపు, రోడ్లపై గుంతలు పూడ్చేందుకు ఆధునాతన వాహనాలు

ఉండవల్లి నివాసంలో వాహనాలను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

2



## వాక్ స్వాతంత్ర్యం విలువలు ప్రజలు తెలుసుకోవాలి



విద్వేషపూరిత ప్రసంగాల కేసులపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఇటువంటి ప్రసంగాలను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. అదే సమయంలో భావప్రకటనా స్వేచ్ఛను ఉల్లంఘించకూడదని స్పష్టం చేసింది. వాక్ స్వాతంత్ర్యపు విలువలను పౌరులు తెలుసుకొని, విద్వేషపూరిత ప్రసంగాల పట్ల సంయమనం పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది.సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ శర్మిష్ఠా పనోలిపై వజహత్ ఖాన్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. విద్వేషపూరిత ప్రసంగాలు చేసేవారికి అవి ఎంత అసభ్యకరంగా, అనుచితంగా ఉంటున్నాయో ఎందుకు అర్థం కావడం లేదని వ్యాఖ్యానించింది. ఇటువంటి వ్యాఖ్యలను షేర్ చేయకుండా కొన్ని నియంత్రణ చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందని అభిప్రాయపడింది.ప్రజలు కూడా ఇటువంటి వాటిని షేర్ చేయకుండా సంయమనం పాటించాలని సూచించింది. ఇక్కడ సెన్సార్‌షిప్ గురించి మాట్లాడటం లేదని, కానీ ప్రజలు మాత్రం ఆత్మపరిశీలన చేసుకోవాలని పేర్కొంది. సామాజిక మాధ్యమాల్లో విభజన ధోరణిని అడ్డుకోవాలని వ్యాఖ్యానించింది. భావప్రకటనా స్వేచ్ఛపై బాధ్యతాయుతమైన ఆంక్షలు సరైనవేనని సుప్రీంకోర్టు పేర్కొంది. భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగకుండా విద్వేషపూరిత ప్రసంగాలను నిలువరించే మార్గాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు కోరింది.

## రేషన్ కార్డు పేదవాడి

# ఆకలి తీర్చే ఆయుధం

-తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి

-పదేళ్లు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ కు సన్నబియ్యం ఆలోచన రాలేదని విమర్శలు

ప్రతిపక్ష నేతలు అధికారంలో ఉన్నప్పుడు గోదావరి నీళ్లు ఇవ్వలేదని, కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి వస్తే అడ్డుకుంటామని చెబుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో నిర్వహించిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం, గుర్తింపు, ఆకలితీర్చే ఆయుధమని అన్నారు.పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తే రేషన్ దుకాణాల వద్ద బారులు తీరుతున్నారని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయం దండుగ కాదని, పండుగ అని చెప్పడానికి గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చినట్లు చెప్పారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని అన్నారు.గతంలో మూడు రోజులు అధికారం ఇస్తే తుంగతుర్తికి జలాలు తీసుకువస్తామని చెప్పారని, కానీ పదేళ్లు అధికారంలో ఉండి దేవాదుల నుంచి నీళ్లు తేలేకపోయారని విమర్శించారు.



## గోవా గవర్నర్‌గా

# అశోక్ గజపతిరాజు...


-రాష్ట్రపతి భవన్ ప్రకటన

- రెండు రాష్ట్రాలకు గవర్నర్ల నియామకం

-ఓ కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్ నియామకం

-ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

2



## చంద్రబాబు డైరెక్షన్‌లో పోలీసు

# రాజ్యాంగం నడుస్తోంది: సజ్జల



2

-ఏపీలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందన్న సజ్జల

-జగన్ పర్యటనకు వచ్చినప్పుడల్లా వందల మందిపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారన్న సజ్జల

## అశోక్ గజపతిరాజుకు

# శుభాకాంక్షలు

## తెలిపిన పవన్

2



# మంగళగిరిని గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు వంద రోజుల ఛాలెంజ్!

అక్షర విజేత మంగళగిరిః
అధికారులు ఛాలెంజ్ గా తీసుకుని వంద రోజుల్లో గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. స్వచ్ఛతలో మంగళగిరి



తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ ను నెం.1గా తీర్చిదిద్దేలా సుమారు రూ.4.40 కోట్ల విలువైన ఐదు అధునాతన వాహనాలను మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. చెత్తను తరలించేందుకు రెండు రిఫ్యూజ్ కాంపాక్టర్ మెషిన్ వాహనాలు, రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలతో పాటు బీటీ రహదారుల గుంతలు పూడ్చే అధునాతన పాత్ హోల్ రోడ్ రిపేర్ వాహనాన్ని ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ జెండా ఊపి ప్రారంభించారు. చెత్తను తరలించేందుకు బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో వినియోగిస్తున్న రూ.1.91 కోట్ల విలువైన రెండు కాంపాక్టర్ వాహనాలు రాష్ట్రంలోనే మొదటిసారిగా మంగళగిరి నగరపాలక సంస్థకు అందుబాటులోకి వచ్చాయి. ట్రాక్టర్లు, ఆటోల ద్వారా సేకరించిన వ్యర్థాలను ఈ కాంపాక్టర్ వాహనాల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించనున్నారు. ఎంటీఎంసీ పరిధిలో బీటీ రోడ్లపై ఎప్పటికప్పుడు గుంతలు పూడ్చేందుకు రూ.1.48 కోట్ల విలువైన పాత్ హోల్ రిపేర్ వాహనంతో పాటు సుమారు రూ.1.2 కోట్ల విలువైన రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయి. స్వచ్ఛ మంగళగిరి సాధనకు ఈ అధునాతన వాహనాలు దోహదపడనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మంగళగిరిని గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు వంద రోజుల ఛాలెంజ్ ను అధికారులు స్వీకరించాలన్నారు. వంద రోజుల తర్వాత రోడ్లపై ఏమైనా గుంతలు ఉంటే



వాట్సాప్ లేదా స్వచ్ఛాంధ్ర యాప్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేలా కసరత్తు చేయాలని ఆదేశించారు. మంత్రి లోకేష్ ఛాలెంజ్ ను తాము స్వీకరిస్తున్నామని, స్వచ్ఛతలో మంగళగిరిని నెం.1 తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎంసీ కమిషనర్



షేక్ అలీం బాషా, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షులు పడవల మహేష్, ప్రధాన కార్యదర్శి షేక్ రియాన్, మంగళగిరి మండల టీడీపీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వెంకట్, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి దారా దాసు, తాడేపల్లి రూరల్ టీడీపీ అధ్యక్షులు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, ఎంటీఎంసీ ఎస్ఈ శ్రీనివాసరావు, డీఈ రాము తదితరులు పాల్గొన్నారు.

# హెచ్చరికలు ఫస్ట్... పెనాల్టీలు నెక్స్ట్

ముందుగానే అనుమానితులను గుర్తించాలి. వారి కదలికలను ట్రేస్ చేయాలి. వారు ఏ తరహా నేరాలకు పాల్పడ్డారనే అంశాన్ని కూడా డేటా బేస్ లో పెట్టుకోవాలి. వారి కదలికలను గుర్తించి అలెర్ట్ అయితే చాలా వరకు నేరాలను కట్టడి చేయవచ్చు. రౌడీ షీటర్లు, క్రిమినల్స్ కు వారి వారి నేరాలను బట్టి డేటాలో కలర్ కోడింగ్ ఇవ్వాలి. అలాగే కొన్ని ప్రమాదాలను ముందుగా గుర్తించగలిగితే.. వాటిని ముందుగానే నివారించవచ్చు. ఈ మేరకు ఆర్టీజీఎస్ పని తీరు మెరుగుపడాలి" అని చంద్రబాబు చెప్పారు.

హెచ్చరికలు ఫస్ట్... పెనాల్టీలు నెక్స్ట్

"రాష్ట్రంలోని అన్ని సీసీ కెమెరాలను అనుసంధానం చేయాలి. ట్రాఫిక్ మేనేజ్మెంట్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. ట్రాఫిక్ రద్దీ వంటిది జరగ్గకుండా చూసుకోవాలి. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి వెంటనే చలానాలు విధించకుండా.. సిగ్నల్ జంప్ చేస్తున్న వాహనాల ఫోటోలను ముందుగా వారికి పంపాలి. అలా రెండు మూడుసార్లు చూసి.. వారిలో మార్పు రాకుంటే అప్పుడు చలానాలు విధించాలి. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పెద్ద పెద్ద చదువులు చదివిన వారు కూడా సైబర్ నేరాలకు బలి అవుతున్నారు. దర్యాప్తు సంస్థల అధికారులం అంటూ ఫేక్ కాల్స్ వస్తే భయపడిపోతున్నారు. అప్పులు చేసి మరీ కోట్లాది రూపాయలు ఇచ్చేస్తున్నారు. అలాగే ఓటీపీల ద్వారా జరిగే సైబర్ మోసాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటి విషయాల్లో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది." అని సీఎం వివరించారు.

ఆర్టీజీఎస్ డేటానే అన్నింటికీ మూలం

"వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఇప్పటికే అందుబాటులో ఉన్న సేవలతో పాటు... మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయి. అన్ని రకాల సర్టిఫికెట్లు ఆన్ లైన్ లో తీసుకోవడమే కాకుండా.. ఎప్పుడు కావాలంటే అప్పుడు వాటిని డౌన్ లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పించబోతున్నాం. టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నాం. అయితే ఇక్కడితో ఆగిపోకూడదు. టెక్నాలజీని ప్రజలకు చేరువ చేయడం ఎంత ముఖ్యమో.. వారికి అర్థమయ్యేలా చెప్పడం కూడా అంతే ముఖ్యం. వాటిని ఎలా ఉపయోగించాలో విడమరిచి చెప్పాలి. అవసరమైతే.. వాట్సాప్ గవర్నెన్స్ సేవలతో పాటు.. టెక్నాలజీ ద్వారా ప్రభుత్వం అందించే ఇతర సేవలను ఎలా వినియోగించుకోవాలనే అంశాన్ని వివరిస్తూ చిన్న చిన్న వీడియోలు చేయాలి. వాట్సాప్ గవర్నెన్స్ సేవలు వినియోగించుకుంటున్న వారికి ఏమైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయా..? ఎదురైతే.. వాటి వివరాలు.. వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యల పైనా.. నిరంతరం పని చేస్తూనే ఉండాలి. వాట్సాప్ గవర్నెన్స్ యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలి. బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా అన్ని శాఖలకు చెందిన రికార్డులను డిజిటలైజ్ చేయాలి. ఏ శాఖకు ఆ శాఖ విడివిడిగా కాకుండా.. డిజిటలైజేషన్.. డేటా సేకరణ, డేటా అప్డేషన్ వంటి వాటి విషయాల్లో అన్ని శాఖలకు ఒకే రకమైన విధానం ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఆర్టీజీఎస్ డేటానే అన్ని శాఖలకు ప్రామాణికంగా ఉండాలి. టెక్నాలజీ పరంగా జరుగుతున్న మార్పులను.. అమలు చేయాల్సిన అంశాలను ఆయా శాఖల్లో వివరించేందుకు ప్రత్యేకంగా ఓ అధికారిని నియమించే విధంగా ఆలోచన చేయాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

డ్రోన్ సిటీ అభివృద్ధిపై దృష్టి

"ఓర్వకల్లులో డ్రోన్ సిటీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. డ్రోన్ సిటీకి ప్రముఖ కంపెనీలు.. బహుళ జాతి సంస్థలు వచ్చేలా ప్రణాళికలు సిద్దం చేసుకోండి. డ్రోన్ సిటీలో ప్రభుత్వం ఇచ్చే వసతులను.. డ్రోన్ సిటీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించండి. డ్రోన్ సిటీలో పెట్టుబడులు పెట్టేలా డిఫెన్స్ కంపెనీలను ఒప్పించగలిగితే.. ఎక్కువ పెట్టుబడులు వస్తాయి. అధికారులు ఆ దిశగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది" అని సీఎం వివరించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు డైరెక్షన్ లో పోలీసు రాజ్యాంగం నడుస్తోంది: సజ్జల

రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో పోలీసు రాజ్యాంగం నడుస్తోందని వైకాపా రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై ఆయన నిన్న మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం, పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులే ప్రభుత్వ పెద్దలకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెదేపా నేతలు దాడులు చేస్తే పోలీసులే వారికి రక్షణగా నిలుస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు సర్పంచ్ నాగ మల్లేశ్వరరావుపై హత్యాయత్నానికి పాల్పడ్డారని, ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. ఆయన త్వరగా కోలుకుంటారని, మృత్యుంజయుడిగా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నాగ మల్లేశ్వరరావుపై జరిగిన దాడి రాజకీయపరమైన హత్యాయత్నమని సజ్జల అన్నారు. దాడికి సంబంధించిన సీసీ కెమెరా విజువల్స్ భయానకంగా ఉన్నాయన్నారు. వైకాపా నేత అంబటి మురళిపై కేసు నమోదు చేశారని, దాడికి రెచ్చగొట్టేలా మాట్లాడిన ధూళిపాళ్లపై మాత్రం కేసు పెట్టలేదన్నారు. దీన్నిబట్టి చూస్తే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగమల్లేశ్వరరావుపై దాడి చేసిన నిందితులకు సన్మానం చేసినా చేస్తారని ఎద్దేవా చేశారు. పెదకూరపాడు మాజీ ఎంపీపీని ఏడాది క్రితం దారుణంగా కొట్టారని, నెల్లూరులో ఇటీవల ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి చేస్తున్నా పోలీసులు పట్టించుకోలేదని, తాజాగా గుడివాడలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పై దాడి జరుగుతుంటే పోలీసులు అక్కడే ఉన్నా అడ్డుకోలేదని సజ్జల పేర్కొన్నారు. వైఎస్ జగన్ ఇప్పటి వరకూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయలేదని అన్నారు. జగన్ పర్యటనకు వచ్చినప్పుడల్లా వందల మందిపై కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. వైకాపాను చంద్రబాబు దుర్మార్గంగా అణచివేసే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ పరిణామాలపై ప్రైవేటు కేసు వేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. జగన్ పర్యటనలకు ప్రజలు పెద్ద ఎత్తున వస్తున్నారన్నారు. తెదేపా నేతలు బరితెగించి దాడులకు పాల్పడుతున్నా ఇప్పటి వరకు ఒక్కరిపైనా కేసు నమోదు చేయలేదని అన్నారు. రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా లేదని అన్నారు. రాష్ట్రంలో మామిడి, పొగాకు, మిర్చి రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని సజ్జల అన్నారు

# గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు..

టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఇవాళ రెండు రాష్ట్రాలకు గవర్నర్ లను, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్‌ను నియమించారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు, హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాలను కేంద్రం నియమించింది. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది. విజయనగరానికి చెందిన అశోక్ గజపతి రాజు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకుడు మరియు పొలిట్ బ్యూరో సభ్యుడు. గతంలో ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. రాజకీయంలో నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న ఆయన, విజయనగరం రాజవంశానికి చెందిన ప్రముఖ వ్యక్తి. ఆయన గోవా గవర్నర్‌గా నియమితులవడంపై టీడీపీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక, హర్యానా గవర్నర్‌గా ఇప్పటివరకు బండారు దత్తాత్రేయ సేవలందిస్తూ వచ్చారు. ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్‌ను కేంద్రం నియమించింది. విద్యారంగంలో ప్రముఖుడైన ఘోష్, ఈ కీలక పదవిని చేపట్టనున్నారు. అలాగే, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తా నియమితులయ్యారు. తెలుగు రాష్ట్రాల నుంచి గవర్నర్‌లుగా పనిచేసిన వారి సంఖ్య గణనీయంగా ఉంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల్లో 20 మంది తెలుగు వారు గవర్నర్‌లుగా సేవలందించారు. వీరిలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన ప్రముఖులు కూడా ఉన్నారు

# అశోక్ గజపతిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన పవన్

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన అశోక్ గజపతిరాజు, గవర్నర్‌గా రాజ్యాంగ బాధ్యతలను నిష్ఠగా నిర్వహిస్తూ పదవికి వన్నె తెస్తారని పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. "టీడీపీ సీనియర్ నాయకుడు పూసపాటి అశోక్ గజపతి రాజు గారు గోవా గవర్నర్‌గా ఎంపిక కావడం సంతోషకరం. ఆయన తమ అనుభవంతో రాజ్యాంగ పరిరక్షణ బాధ్యతలను నిర్వహించి, పదవికి కీర్తి తెస్తారని ఆశిస్తున్నాను" అని పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. అశోక్ గజపతిరాజు రాజకీయ జీవితంలో విశేష సేవలు అందించిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన గవర్నర్‌గా నియామకం కూటమి ప్రభుత్వంలో, తెలుగుదేశం పార్టీ వర్గాల్లో ఆనందాన్ని నింపింది

# కడియం డిప్యూటీ ఎంపీడీవోగా శ్రీనివాస్

కడియం,
కడియం డిప్యూటీ ఎంపీడీవో గా ఎన్. శ్రీనివాస్ బాధ్యతులు చేపట్టారు. ఈయన అమలాపురం డివిజనల్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసి డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొందారు. గత కొంతకాలంగా ఈ పోస్టు ఖాళీగా ఉండడంతో జేగురుపాడు పంచాయతీ కార్యదర్శి అయినవిల్లి శ్రీనివాసరావు ఇన్చార్జ్ బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ మాట్లాడుతూ కడియం మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమానికి తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. అలాగే అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శిలతో సమన్వయ పరచుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# నాట్య ప్రదర్శనలో ప్రతిభ చూపిన విద్యార్థినులకు అభినందన



ఆలమూరు, :
ఆలమూరులోని శ్రీ సిద్ధార్థ పాఠశాల విద్యార్థినిలు నాట్య ప్రదర్శన, పోటీల్లో ప్రతిభ చూపారు. ఈనెల 10 నుండి 13వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగిన 36వ ఆలిండియా క్లాసికల్ అండ్ ఫోక్ డాన్స్ కాంపిటీషన్లో సినీ క్లాసికల్ డాన్స్ జూనియర్ విభాగంలో తొమ్మిదో తరగతి విద్యార్థిని డి కావ్యశ్రీ మొదటి బహుమతిని, క్లాసికల్ గ్రూప్ జూనియర్ విభాగంలో రెండవ బహుమతిని గెలిచింది. అలాగే నిడదవోలుకు చెందిన శ్రీ భ్రామ్మరి కూచిపూడి నాట్య నిలయంవారు నిర్వహించిన నాట్య శిరోమణి నృత్యోత్సవం 2025 పోటీల్లో ఎనిమిదో తరగతి విద్యార్థినులు సిహెచ్ ప్రణీత, కె శరణ్య, ఏడవ తరగతి విద్యార్థినులు టి మణి శ్రీ, ఐ చైత్రిక అత్యుత్తమ ప్రతిభ చూపి ప్రశంసాపత్రాలను పొందారు. రాష్ట్ర, జిల్లాస్థాయిలో వివిధ సంస్థలు నిర్వహించిన పోటీల్లో బహుమతులు గెలుచుకున్న విద్యార్థినులను సోమవారం పాఠశాల డైరెక్టర్ ముల్లారావు అభినందించారు. భవిష్యత్తులో సైతం ఉత్తమమైన ప్రతిభ కనపరిచి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గుణశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీంను తక్షణమే అమలు చేయాలి

కాకినాడ,
గత కొంత కాలంగా నిలిచిపోయిన వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీంను తక్షణమే పునరుద్ధరించా లని జర్నలిస్ట్ ఆసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(జాప్) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ను జాప్ బృందం కలిసింది. ఆయన ద్వారా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టుల వైద్య సేవలకు సంబంధించిన సమస్యలను వారు పడుతున్న ఇబ్బందులను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడమైనది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పిఎస్ఎం కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రస్తుతం అమలులో ఉన్న ఆరోగ్యశ్రీలో అందుబాటు లో లేని పలు వైద్య సేవలు వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం (డబ్లూ జె హెచ్ ఎస్) ద్వారా అమలవుతున్నా యని తెలిపారు. అయితే ఆన్లైన్లో జర్నలిస్టుల హెల్త్ స్కీం యాక్టివేషన్ లో ఉన్నట్లు చూపుతున్నా ప్రాసెస్ లో మాత్రం అది జరగడంలేదన్నారు. ఆపరేషన్ చేయించుకునేవారికి అసలు ఫైలింగ్ జరగని పరిస్థితి ఉందన్నారు. ఈ స్కీం అమలుకు అయ్యే సొమ్ములో ప్రభుత్వ వాటాతో పాటు, జర్నలిస్టుల వాటా కూడా ప్రతి ఏడాది ఉంటుందన్నా రు. జిల్లా ఆధ్యక్షులు ఎంఎన్ఎస్ కనకాద్రి మాట్లాడుతూ చాలా కాలంగా ఈ పథకం అమలు కాకపోటంతో జర్నలిస్టులు పలు ఇబ్బందులకు గురవుతు న్నారని తెలిపారు. జర్నలిస్టులు ప్యానెల్ అసుపత్రులను సంప్రదిస్తే చర్చల దశలోనే ఉందని చెబుతున్నారని తెలిపారు. ఈ పథకం పునరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అయితే జర్నలిస్టుల స్కీం అమలులోకి వచ్చే వరకూ జర్నలిస్టుల వైద్యానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ను కోరగా దానికి ఆయన సానుకూలంగా స్పందించారు. వెంటనే ఆయన జిల్ల వైద్యాధికారికి తగిన గిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మంతెన శ్రీనివాసరాజు,ప్రకాష్,రమేష్,పితాని రాము,గీసాల శ్రీనివాస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# చిన్నారి చేతుల పటుత్వం కోసమని వెళితే... తుంటి ఎముక విరగ్గొట్టారు.

**-వైద్యుని నిర్లక్ష్యం వల్లే పాప తుంటి ఎముక విరిగింది. - పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపిన తల్లిదండ్రులు.**

అక్షర విజేత మంగళగిరి:
పాప చేతుల పటుత్వం కోసం ఫిజియోథెరపీ సెంటర్ కు వెళితే వైద్యుని నిర్లక్ష్యంతో పాప తుంటి ఎముకే విరగ్గొట్టారని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. మంగళగిరి నగర పరిధిలోని బాపనయ్యనగర్ కు చెందిన కోలా కృష్ణమోహన్, భార్గవి దంపతుల కుమార్తె జాహ్నవి (7) గత కొంతకాలంగా చేతుల పటుత్వం లేక బాధపడుతోంది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు తమ చిన్నారి కుమార్తె జాహ్నవిని ఫిజియోథెరపీ చికిత్స నిమిత్తం గత రెండు రోజుల క్రితం నగరంలోని అభిరుచి హోటల్ పక్క రోడ్డులో ఉన్న ప్రణతి ఫిజియోథెరపీ సెంటర్ తీసుకువెళ్లారు. డాక్టర్ విజయభాస్కర్ చిన్నారి జాహ్నవికి ఫిజియోథెరపీ నిర్వహించారు. ఈ క్రమంలో మూడవ రోజు సోమవారం సాయంత్రం ఆరు గంటలకు చిన్నారి జాహ్నవిని తల్లిదండ్రులు ఫిజియోథెరపీ సెంటర్ కు తీసుకు వెళ్లగా పాప శరీరం మొత్తం ఫిజియోథెరపీ చేయాల్సి ఉందని డాక్టర్ విజయ్ భాస్కర్ తెలిపారు. ఇందుకు వారు చేసేదేమీలేక అంగీకరించారు. అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ చిన్నారి జాహ్నవి కి ఫిజియోథెరపీ చేస్తున్న క్రమంలో తొంటి ఎముక విరిగిపోయింది. దీంతో చిన్నారి జాహ్నవి అల్లాడిపోయింది. తమ కుమార్తె చేతుల పటుత్వ వైద్యం కోసమని వెళితే....తొంటి విరగ్గొట్టారని తల్లిదండ్రులు కృష్ణ మోహన్, భార్గవి దంపతులు కన్నీటిపర్యంతమయ్యారు. చిన్నారి జాహ్నవిని తల్లిదండ్రులు సమీపంలోని ఓ ఆర్థో సెంటర్ కు



తీసుకువెళ్లి పిండికట్టు వేయించారు. ఫిజియోథెరపీ వైద్యుని నిర్లక్ష్యం వల్లనే తమ కుమార్తె జాహ్నవి తొంటి ఎముక విరిగిందని, ఈ ఘటనపై మంగళగిరి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

## విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్ట్

**పోలీస్ వారి ఆదేశాలు దిక్కరించి దూషిక ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు మద్యం సేవించి న్యూసెన్స్ చేసి విధుల్లో ఉన్న సిబ్బంది పట్ల అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తి బోనాసి డేవిడ్ రాజు నూతక్కిగ్రామంగా తెలిసింది.**

అక్షర విజేత మంగళగిరి:
అర్ధరాత్రి సమయంలో రోడ్లపై ఉండరాదని మద్యం సేవించి గొడవలు చేయరాదని చెప్పి చెప్పే క్రమంలో విధుల్లో ఉన్న బీట్ కానిస్టేబుల్ పై, నూతక్కి గ్రామానికి చెందిన బోనాసి దేవిడ్రాజు తండ్రి వెంకటేశ్వర్లు అను అతనిపై చట్టపరమైన కేసు నమోదు చేసి విధుల్లో ఉన్న పోలీస్ వారి పట్ల అనుచితంగా ప్రవర్తించటం, చెప్పిన ఆదేశాలను పాటించకుండా ఉండటం, దురుసుగా ప్రవర్తించటం, అధిక మొత్తంలో మద్యం సేవించి న్యూసెన్స్ చేసిన, సదరు బోనాసి డేవిడ్ రాజు నూతక్కి గ్రామం అను అతనిపై కేసు నమోదు చేసి ఈరోజు అరెస్టు చేసి గౌరవ మంగళగిరి కోర్టు వారి ముందు హాజరు పరచడమైనది. కావున చట్ట విరుద్ధంగా అర్ధరాత్రి పూట న్యూసెన్సులు చేయటం, ఆదేశాలను దిక్కరించటం, దురుసుగా ప్రవర్తించిన అట్టి వారిపై కేసు నమోదు చేయబడతాయని మరియు కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేయడమైనది

## ఎమ్మిగనూరు నియోజకవర్గంలో. డోర్ టు డోర్ సుపరిపాలనల లో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి .యంపి టిజి భరత్

అక్షర విజేత ఎమ్మిగనూరు
ఎమ్మిగనూరు నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి. ఉత్సాహంగా డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏడాది కూటమి పాలనా విజయాలను ప్రజలకు వివరిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారానికి అక్కడికక్కడే చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో ఎమ్మెల్యే కి స్థానికులు, పార్టీ నాయకుల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోంది.



## ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో మాట్లాడుతూ - వసీమ్ బేగ్

అక్షర విజేత మడకశిర
అన్నమయ్య జిల్లా శెట్టిగుంటా లో జరిగిన ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు విజయవంతం అయ్యాయని ముస్లిం ఐక్యవేదిక మడకశిర నియోజకవర్గ అద్యక్షులు వసీమ్ బేగ్ తెలిపారు ఈ సందర్భంగా వసీమ్ బేగ్ మీడియా తో మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి పాల్గొన్న ముస్లిం ఐక్యవేదిక నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా ఈ యొక్క రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ద్వారా ముస్లిం ఐక్యవేదిక రానున్న రోజుల్లో చేయాల్సిన కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది అని తెలిపారు అదేవిధంగా ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వసీం బెగ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఎన్నికల ముందు ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు



## ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పి

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పి కాంతిలాల్ పాటిల్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి బాధితులకు త్వరితగతిన న్యాయం కల్పించేందుకు సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు ప్రజలు స్వేచ్ఛగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని ప్రతి సోమవారం ప్రజావాణి ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు



## శరవేగంగా వకుళా మాత అన్నదాన భవన నిర్మాణ పనులు

**- పరిశీలించిన ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు**

అక్షర విజేత ఆత్రేయపురం
డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి తరలివచ్చే భక్తులకు నిత్యాన్నదాన నిమిత్తం శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న శ్రీ వకుళా మాత అన్నదాన భవనం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు ఈ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. త్వరలోనే వకుళమాత అన్నదాన భవనం పనులు పూర్తవుతాయని, ఒకేసారి 35 వేల మంది భక్తులు భోజనం చేసే విధంగా ఈ భవన నిర్మాణం జరుగుతున్నట్లు కార్యనిర్వహణధికారి నల్లం సూర్య చక్రధర రావు వారు తెలిపారు.



## పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని హత్య ప్రయత్నం

**-ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కలిసి పథకం ప్రకారం ఒక వ్యక్తినీ హత్య చేయడానికి ప్రయత్నం.**




అక్షర విజేత రామకృష్ణాపూర్
రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొత్త తిమ్మాపూర్ లో నివాసం ఉండే దుర్గం వెంకటేష్ అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన కొమ్మ వ్యక్తితో గతంలో ట్రాక్టర్ల విషయంలో చాలా సార్లు గొడవలు జరగగా, అట్టి విషయాన్ని మనసులో ఉంచుకొని తేది 13-7-2025 రోజున సంతోష్ తన భార్యతో కొత్త తిమ్మాపూర్ లోని పోషమ్మ గుడికి వచ్చినప్పుడు అతనితో గొడవపడి, బూతులు తిట్టి, నిన్ను ఈ రోజు ఎలాగైనా చంపుతానని బెదిరించి, రాత్రి 10:00 గంటలకు సంతోష్ కు ఫోన్ చేసి ఇంటికి పిలవడంతో అతను వెంకటేష్ యొక్క ఇంటికి రాగానే వెంకటేష్ తండ్రి అయిన దుర్గం రాయపోశం ఒక కర్రతో సంతోష్ తల మీద కొట్టగా, వెంకటేష్ ఇంట్లో నుండి కత్తి తేవడంతో, వెంకటేష్ తల్లి శారద సంతోష్ కాళ్ళు గట్టిగా పట్టుకొగా వెంకటేష్ కత్తితో సంతోష్ ను పొడవగా అతని కడుపులో, వీపులో, చేతులకు గాయాలు అయ్యాయని, ఈ దాడికీ పాల్పడిన వెంకటేష్ ను అతని తండ్రిని,తల్లిని, అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి,మంచిర్యాల కోర్టు లో హాజరు పరిచి రిమాండ్ కు తరలించామని పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## ఘనంగా నాతరి స్వామి జన్మదిన వేడుకలు



అక్షర విజేత బెల్లంపల్లి
టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి జన్మదినం సందర్భంగా, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆయన నివాసానికి వెళ్లి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాతరి స్వామి దీర్ఘాయుష్, మంచి ఆరోగ్యంతో సంపన్నమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.

## శ్రీ జయతీర్థ ఆరాధన మహోత్సవం సందర్భంగా సుబుధేంద్ర తీర్థ స్వామీజీ శ్రీ క్షేత్రం అనేగుడిని సందర్శించారు

అక్షర విజేత మంత్రాలయం
ఎన్ఎస్ఆర్ఎస్ మఠం అనెగుడిలో జరిగిన వేడుకల్లో ప్రత్యేక పూజలు, పండిట్ల ప్రవచనాలు, భక్తిశ్రద్ధలతో వివిధ ఆరాధనలు నిర్వహించారు. ఈ దివ్య కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, భజన మండళ్లు పాల్గొన్నారు. హెచ్.హెచ్.శ్రీ స్వామీజీ అనుగ్రహ సందేశం మరియు ఫల మంత్రాక్షతతో సమావేశమైన వారందరినీ ఆశీర్వదించారు.వేడుక నుండి కొన్ని సంగ్రహావలోకనాలు క్రింద ప్రదర్శించబడ్డాయి.



## అక్రమ మట్టి త్రవ్వకాలు జరిపితే అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తాం

**సీఆర్డీఏ ప్రాంతంలో రాత్రి గస్తీలు!-మైనింగ్ కు రెవెన్యూ, పోలీస్ శాఖల అనుమతి తప్పనిసరి,**
**అక్రమ మైనింగ్ జరిపిన వారిపై ఇప్పటికే 12 కేసులు నమోదు చేశాం...**
**జెసిబి లు, ట్రాక్టర్లు సీజ్ చేసాం-మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్**

అక్షర విజేత మంగళగిరి:
అక్రమంగా మట్టి త్రవ్వకాలు జరిపితే అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరించారు. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, డి.ఎస్.పి మురళీకృష్ణ సూచనలతో, సీఐ శ్రీనివాసరావు పర్యవేక్షణలో రాజధాని పరిధిలో సోమవారం డ్రోన్ తో తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. అక్రమ మైనింగ్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. సిఆర్డిఏ పరిధిలోని అన్ని కంపెనీల యాజమాన్యాలు, పనులు చేసే వివిధ సంస్థలు ఇది గమనించాలని తెలిపారు. అనుమతులు లేకుండా మట్టి త్రవ్వకాలు జరప వద్దన్నారు. గతంలో నిబంధనలు ఉల్లంఘించి మట్టి త్రవ్వకాలు జరిపిన నేపథ్యంలో పలువురిపై 12 కేసులు నమోదు చేశామని, జెసిబి లు,. ట్రాక్టర్లు సీజ్ చేసామని తెలిపారు. మైనింగ్ కు రెవెన్యూ, పోలీస్ శాఖల అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. సిఆర్డిఏ పరిధిలోని గ్రామాలలో రాత్రిగస్తీలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని, అక్రమ మైనింగ్ జరిపితే కఠిన చర్యలు తప్పవని మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ స్పష్టం చేశారు.



## అన్నవరపు ప్రభాకర్ ను సత్కరించిన ఆటో యూనియన్ నాయకులు

అక్షర విజేత మంగళగిరి:
మంగళగిరి పట్టణ సిపిఐ కార్యదర్శిగా ఇటీవల నియమితులైన అన్నవరపు ప్రభాకర్ ను పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆటో యూనియన్ నాయకులు సోమవారం రాత్రి కలిసి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేసి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పట్టణ సమస్యల పై నిరంతరం పోరాడుతామని అన్నారు. ఆటో యూనియన్ నాయకుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి, మాజీ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ నాయకుడు నాసరయ్య, ఆటో యూనియన్ నాయకులు రత్నకుమార్, కరీముల్లా, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## మంగళగిరిలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ గుంటూరు అధికారులు గంజాయి స్వాధీనం చేసుకున్నారు

**మంగళగిరి పట్టణం పరిధిలోని కుప్పరావు కాలనీ ఎన్సీసీ**

**రోడ్డు వద్ద నలుగురు వ్యక్తులు నుంచి నాలుగు కేజీలు గంజాయి స్వాధీనం**

అక్షర విజేత మంగళగిరి:
గుంటూరు నుంచి వచ్చిన ఎక్సైజ్ అండ్ ప్రొబిషన్స్ ప్రత్యేక బృందం స్వాధీనం చేసుకున్నారు ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాసులు, ఎక్సైజ్ సూపర్డెంట్, అరుణకుమారి, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్డెంట్ మారయ్య బాబు ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నయనతార, ఎస్ఐ సత్యనారాయణ, కానిస్టేబుల్స్ లక్ష్మనాయక్, రమేష్, నాంచారయ్య, నాగరాజు, చైతన్యాలు దాడులు నలుగురిలో ఇద్దరు మైనర్లు, గంజాయి రాయగడ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి తీసుకువచ్చి విక్రయాలు పక్కా సమాచారంతో రంగంలో దిగిన గుంటూరు ఎక్సైజ్ అండ్ ప్రొబిషన్ శాఖ ప్రత్యేక అధికారులు, సిబ్బంది



# వైభవంగా అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేషన్న జయంత

అక్షర విజేత బెల్లంపల్లి

బెల్లంపల్లి పట్టణంలో పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన సిపిఐ దివంగత నేత కామ్రేడ్ గుండా మల్లేష్ 79 వ జయంతిని పురస్కరించుకోవడం జరిగింది, వారు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ ఆశయ సాధన కోసం పట్టణ పార్టీ ఎల్లవేళల కృషి చేస్తుందని తెలియజేస్తూ పట్టణంలో పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి అందరు కూడా కృషి చేసి పార్టీ బలోపేతానికి కంకణ భక్తులు కావాల్సిందిగా వారు కోరినారు, ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రాముడు లక్ష్మణ్ గుండా మల్లేష్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది, వారు మాట్లాడుతూ గుండ మల్లేష్ నాటి నుండి తుదిశ్వాస వరకు బడుగు బలహీన పేద వర్గాల ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేశారని భూమిలేని వారికి భూమి ఇచ్చి ఇల్లు లేని వరకు ఇండ్లు పంచి బూటకపు ఎన్కౌంటర్లపై గలమెత్తిన ఏకైక నాయకుడు గుండా మల్లేష్ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అవినీతికి తావు లేకుండా నిస్వార్ధంగా ప్రజా శ్రేయసుకు పాటుపడినటువంటి గుండా మల్లేష్ ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా శ్రీకృష్ణ కమిటీ ముందు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను సిపిఐ పార్టీ శాసనసభ పక్ష నేతగా తెలంగాణ వాదాన్ని వినిపించి రాష్ట్ర సాధనలో శక్తివంచనకు తావులేకుండా పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది మరియు భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజాసంఘాల నిర్మాణంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఎనలేని సేవలందించినటువంటి గుండా మల్లేష్ ఈరోజు మనలో లేవకపోవడం చాలా బాధాకరమని వారన్నారు, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య మాట్లాడుతూ ఆనాటి నుండి భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకత్వం మరియు గుండ మల్లేష్ మల్లేష్ చేసినటువంటి పోరాటాలు గుర్తుతెచ్చుకొని మరి ఈనాటి నరేంద్ర మోడీ ఆ పోరాటాలను వాటి ద్వారా సంక్రమించిన హక్కులను అణిచివేతకు గురి చేస్తున్న తరుణంలో గుండా మల్లేష్ లేని లోటు కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని వారన్నారు, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీల ప్రజలందరి పక్షాన అనేక పోరాటాలు చేసి భారత కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి అంచలంచలుగా కృషిచేసి సేవలందించిన వారిని ఈరోజు గుర్తు చేసుకుంటూ బెల్లంపల్లి ని ఒక విద్యాలయాల వనంగా తీర్చిదిద్ది బస్టాండ్ గాని రెండు ఫ్లైఓవర్ గాని ఆసిఫాబాద్ బెల్లంపల్లిలో ఎన్నో ప్రాజెక్టుల కోసం వారు ఎంతో కృషి చేసినారని వారన్నారు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ మాట్లాడుతూ పీడిత తాడిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అలుపెరుగని పోరాటాల కెరటం నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం గుండా మల్లేష్ మరి ఆనాడు ఇంద్రవెల్లి లోని స్థూపాన్ని గుర్తుతెలియని ఆగంతకులు ధ్వంసం చేస్తే అసెంబ్లీలో అమరవీరుల పోరాటాల త్యాగాల కోసం గర్జించి మరి ఇంద్రవెల్లి స్తూప పునర్నిర్మాణంలో ప్రధానమైనటువంటి పాత్ర పోషించిన గుండ మల్లేష్ ఈరోజు మనందరిలో లేకపోవడం మనందరి హృదయాలను కదిలించేటటువంటి విషయం అని గుండ మల్లేష్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కమ్యూనిస్టు నాయకులంతా గుండ మల్లేష్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరినారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ మహిళా సమాఖ్య సీనియర్ నాయకులు గుండా సరోజ పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్ బి కే ఎం యు జాతీయ సమితి సభ్యులు అక్క పెల్లి బాబు బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతుల లక్ష్మీనారాయణ బి కే ఎం




యు జిల్లా కార్యదర్శి గుండ చంద్రమాణిక్యం ఏ ఐ కె ఎస్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి మేకల రాజేశం కొండు బానేష్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు బొల్లం సోని పట్టణ కార్యవర్గ సభ్యులు రత్నం రాజం బొంకురీ రామచందర్ బండారి శంకర్ పట్టణ నాయకులు స్వామి దాస్ తిరుమల రాయమాలు రవిశంకర్ జమున నస్పూర్తి తిరుమలేష్ గుండ ప్రశాంత్ గుండా శంకర్ సందీప్ కమల పద్మ తదితరులు పాల్గొన్నారు



# ఆకట్టుకున్న స్వదేశీ హస్త శిల్ప్ కళా మేలా

అక్షర విజేత, తాండూరు

వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళా స్టాల్స్ ని తాండూరు పట్టణ, పరిసర ప్రాంత ప్రజల కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని స్వదేశీ హస్త శిల్ప్ కళా మేలా ఇంచార్జ్ ప్రదీప్ తెలిపారు. సోమవారం తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో హస్త శిల్ప్ కళా మేళలో నూతన స్టాల్స్ ని ఏర్పాటు చేసిన అనంతరం వారు మాట్లాడుతూ.... దేశంలోని వివిధ రాష్ట్రాల్లో తయారైన వివిధ రకాల హస్తకళ వస్తువులని ఈ స్టాళ్లలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జమ్మూ కాశ్మీర్, ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, చత్తీస్గడ్, గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖ హస్తకళ వస్తువులను స్టాళ్లలో ఏర్పాటు చేశామన్నారు. తాండూరు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆగస్టు 3 వరకు ఈ మేళా కొనసాగుతుందన్నారు. 25 స్టాల్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి వస్తువుపై స్పెషల్ ఆఫర్ ను ఇస్తున్నామన్నారు. ప్రజలందరికీ అనువైన ధరలో హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను ఏర్పాటు చేశామన్నారు. పాత కంచి పట్టు, బనారస్, గద్వాల్, వెంకటగిరి స్వచ్ఛమైన జరీ చీరలను రూ. 500 నుండి రూ. 10వేల వరకు కొనడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామన్నారు. పీహెచ్14యాలాల02: తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో స్వదేశీ హస్త శిల్ప్ కళా మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్.

# సిపిఐ మండల కమిటీ ఎన్నిక

## -సిపిఐ మండల కార్యదర్శిగా జాలాది జాన్ బాబు



అక్షర విజేత మంగళగిరి:

పేద బడుగు బలహీన వర్గాల వారి కోసం ప్రజా సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానని సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు అన్నారు. సోమవారం మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో సిపిఐ మండల మహాసభ జరిగింది. మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ హాజరయ్యారు. మహాసభ అనంతరం నూతన కమిటీని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ప్రకటించారు. అనంతరం నూతన మండల కార్యదర్శిగా ఎన్నికైన జాలాది జాన్ బాబు మాట్లాడుతూ ప్రజలు సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆయన అన్నారు. నూతన మండల కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు సిపిఐ పార్టీ జిల్లా నియోజకవర్గ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని సమస్యలపై పోరాడుతూ ఉంటానని ఆయన అన్నారు. పార్టీ మండలాల్లోనే గ్రామాల్లో అన్ని శాఖలను బలోపేతం చేయటానికి కృషి చేస్తానని జాన్ బాబు తెలిపారు. అనంతరం కౌన్సిల్ సభ్యులుగా 21 మందిని, కమిటీ సభ్యులుగా ఏడుగురును ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ఎస్కే మదీనా, జవ్వాది సాంబశివరావు, గుడిమెట్ల శివకుమారి, కటారి జేసుదాస్, ఆర్దల వెంకట్రామయ్యను ఎన్నుకున్నారు.

# ప్రజా శ్రేయస్సే కూటమి లక్ష్యం

## -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అందుకే ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తోందని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తన క్యాంపు కార్యాలయంలో 45 మందికి 33 లక్షల 43 వేల 731 రూపాయిల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. నిరుపేదలకు ఎంతగానో సాయపడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వర్తనపల్లి కాశి, అడపా ప్రసాద్, పాలూరు వెంకటేశ్వరరావు, అడబాల నారాయణమూర్తి, రామిశెట్టి సురేష్, గుండమోగుల సురేష్, చాపల రమేష్, పైబోయిన వెంకట్రామయ్య, మద్దాల మణికుమార్, నీలపాల దినేష్, నల్లగంచి రాంబాబు, బైనపాలేపు ముఖేష్, పడాల శీను, ఏడుకొండలు, దస్తగిరి, ఆకుల నాని, మట్టా రామకృష్ణ, అడబాల మురళి, దారపురెడ్డి శ్రీను, ఎర్ర శీను, ఎర్రం శెట్టి శ్రీను పాల్గొన్నారు.

# విజయవాడలో దేవి ధామ్ సిల్వర్ షోరూమ్‌ను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్.

అక్షరవిజేత, ఎన్టీఆర్ జిల్లా బ్యూరో : విజయవాడ గవర్నర్ పేటలోని ఎఫ్ఎమ్ ప్లాజాలో మంగళగిరికి చెందిన వ్యాపారవేత్త చల్లా నాగరాజు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "దేవి ధామ్" సిల్వర్ షోరూమ్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా గవర్నర్ పేటకు చేరుకున్న మంత్రి లోకేష్ కు షోరూమ్ నిర్వాహకులు చల్లా నాగరాజు, మణికంఠ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం దేవి ధామ్ సిల్వర్ షోరూమ్ ను రిబ్బన్ కట్ చేసి మంత్రి లోకేష్ ప్రారంభించారు. వేద మంత్రోచ్చారణల మధ్య జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ను షోరూమ్ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. అనంతరం దేవి పవిత్ర గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్ ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాగరాజు మణికంఠ లు మాట్లాడుతూ మా షోరూం ప్రారంభోత్సవానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రావడం చాలా ఆనందంగా ఉంది, షాప్ ఓపెనింగ్ లకు దాదాపు ఎక్కడికి వెళ్లనటువంటి మంత్రి నారా లోకేష్ మా దేవి ధామ్ సిల్వర్ షో రూమ్ కు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాణ్యత నైపుణ్యాలను తరతరాల నైపుణ్యానికి మా దేవి ధామ్ సిల్వర్ షో రూమ్ అన్నారు. ప్రతి 50,000 సిల్వర్ కొనుగోలు పై గోల్డ్ కాయిన్ ఆఫర్ ప్రకటించడం జరిగింది. విజయవాడ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు. అనంతరం నారా లోకేష్ అందరితోను ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# వచ్చే స్థానిక ఎన్నికల్లో దేశాయ్ యూత్ పోటీకి సిద్ధం

అక్షర విజేత ఎమ్మిగనూరు (నందవరం)

దేశాయ్ యూత్ వ్యవస్థాపకులు మరియు దేశాయ్ నెట్వర్క్ ఆధినేత గురురాజ్ దేశాయ్ సంచలన నిర్ణయం ప్రకటించారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుచూ రాబొయే స్థానిక ఎన్నికలల్లో నందవరం మండలం మొత్తం మీద అన్ని ఎంపిటీసీలకు మరియు జడ్పీటీసీకి కూడా దేశాయ్ యూత్ అసోసియేషన్ ద్వారా ప్రజలకు పారదర్శవంతమైన మంచి పరిపాలన మరియు అవినీతి రహిత పాలన అందించడానికి పోటి చెయ్యాలని తీర్మానం చేసుకోవడం జరిగింది. నందవరం మండలం లొని అన్నిగ్రామాల సబ్యులు మరియు గ్రామ ప్రజలు కూడ తమ మద్దతును ప్రకటించటం జరిగిందని అన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామ సర్పంచులకు కూడ పోటి చేస్తామని చెప్పారు.ఈ నిర్ణయం వలన స్థానికంగా అన్ని రాజకీయ పార్టీల మీదా ప్రభావం చూపవచ్చని అలాగే మండలంలో ఒక క్రొత్త అధ్యాయానికి తెరతీయవచ్చు అని అంటున్న రాజకీయ విశ్లేషకులు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు రామన్న గౌడ్ మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల నిర్ణయం ప్రభుత్వం విరమించుకోవాలి

**సిపిఎం మండల కార్యదర్శి హెచ్ జయరాజు . జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజిబాబు**

అక్షర విజేత మంత్రాలయం మంత్రాలయం

విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లను బిగించే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి అంజిబాబు మండల కార్యదర్శి హెచ్ జయరాజు కోరారు. సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి అంజిబాబు ఆదేశాల మేరకు స్మార్ట్ మీటర్లను బిగించడాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో మేరకు విద్యుత్ శాఖ ఏ. ఈ. కార్యాలయం వద్ద స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఆందోళన వ్యక్త చేసి డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని ఆ శాఖ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను బిగించడం వల్ల ప్రజలపై విద్యుత్ చార్జీల భారాలు పడతాయని తెలిపారు. భవిష్యత్తులో సెల్ ఫోన్ కు, టీవీలకు రీఛార్జి చేసుకునే విధానంతో విద్యుత్తుకు కూడా రీఛార్జి చేసుకునే విధానం వస్తుందని దీనివల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని అన్నారు. విద్యుత్తు డిమాండ్ ను బట్టి కరెంటు చార్జీలు వసూలు చేస్తారని చెప్పారు. ఎండాకాలంలో ఒక రకంగాను చలికాలంలో ఒక కరకంగాను విద్యుత్ చార్జీలు వసూలు చేసే విధానం వస్తుందన్నారు. రాత్రి ఒక రకమైన చార్జీలు పగలు ఒక రకమైన చార్జీలు వసూలు చేస్తారని పేర్కొన్నారు. అధికారంలోకి రాకముందు జగన్మోహన్ రెడ్డి స్మార్ట్ మీటర్ల ఒప్పందం చేసుకున్న సందర్భంగా దాన్ని వ్యతిరేకించిన టిడిపి నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని కొనసాగించడం సిగ్గుచేటన్నారు. అదాని లాంటి బడా పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చడం కోసమే స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకొచ్చారని విమర్శించారు. ప్రస్తుతం బిగిస్తున్న స్మార్ట్ మీటర్లు ఉచితమని ప్రచారం జరుగుతున్నప్పటికీ 93 వాయిదాలతో కరెంట్ బిల్లుతో కలిపి వసూలు చేసే విధానాన్ని కొనసాగించే అవకాశం ఉందని తెలిపారు. ఒక్కొక్క వినియోగదారుని దగ్గర నుండి సుమారు 9 వేల వేల రూపాయలు, 17వేల రూపాయలు వసూలు చేస్తారని అన్నారు. ప్రజలకు నష్టదాయకమైన స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని లేనిపక్షంలో గత 2000 సంవత్సరంలో ఏ రకంగా విద్యుత్తు ఉద్యమం జరిగిందో అలాంటి ఉద్యమాన్ని వామ పక్షాలు నిర్వహిస్తాయని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ప్రాణేష్ ఆంధ్రయ లక్ష్మన్న సురేష్ ప్రసంగి దేవా వీరేష్ దేవరాజు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మిగనూరు నియోజకవర్గంలో. డోర్ టు డోర్ సుపరిపాలనల లో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి .యంపి టిజి భరత్




అక్షర విజేత ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి. ఉత్సాహంగా డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏడాది కూటమి పాలనా విజయాలను ప్రజలకు వివరిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారానికి అక్కడికక్కడే చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో ఎమ్మెల్యే కి స్థానికులు, పార్టీ నాయకుల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోంది.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం...




అక్షర విజేత,ప్యాపిలి:

రసాయనిక ఎరువుల ఉత్పత్తుల కంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చే ఉత్పత్తులే ఆరోగ్యరమైనవని తహసీల్దార్ భారతి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ను సోమవారం ఆమె పరిశీలించారు. జలదుర్గం, నేరేడుచెర్ల యూనిట్లలోని రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసిన ఆకుకూరలు, కూరగాయలు, ఆహార ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. రసాయన రహిత ఆహార ఉత్పత్తుల వినియోగంతో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చవమని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది భీమేష్, రామాంజినేయులు, చిన్న పుల్లయ్య, యూనిట్ ఇన్చార్జ్లు, ఐసీఆర్పీలు, ఇంటర్న్లు సంతోష్, అభిషేక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలో భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి అత్యంత ప్రాధాన్యత ఉంది

# కమ్యూనిస్టు పార్టీ లేకుండా దేశంలో ఏ పోరాటాలు ఉద్యమాలు లేవు జంగాల

### -ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్మిక కర్షక శ్రేయస్సు కోసం సిపిఐ పార్టీ పోరాడుతుంది

### -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్

అక్షర విజేత మంగళగిరి:
ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్మిక కర్షక ప్రజా శ్రేయస్సు కోసం, పేద బడుగు బలహీన వర్గాల కోసం, నిరంతరం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పోరాడుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ అన్నారు. దేశ ప్రజల కోసం జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ముందుండి నడిపిందని జంగాల తెలిపారు. ముందుగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎర్ర జెండాను సిపిఐ సీనియర్ నాయకులు కళ్ళం మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ మహాసభకు అతిధులను మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు ఆహ్వానించగా, ఈ మహాసభకు ఆత్మకూరు గ్రామ సిపిఐ శాఖ కార్యదర్శి జాలాది విజయేంద్రరావు అధ్యక్షత వహించారు. సోమవారం మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలోని నిర్మల కాలేజ్ దగ్గర గాల ప్రాంగణంలో సిపిఐ మండల మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర



కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ ప్రజల సంకల్పం కోసం పాటుపడుతుందని, దేశ ప్రజల కోసం జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను భారత కమ్యూనిస్టు పార్టీ ముందుండి నడిపిందని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. పెట్టుబడిదారీ విధాన దోపిడీకి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక కర్షక ప్రజాసేవ కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరంగా పోరాడుతుందని జంగాల పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని జంగాల



అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాప్రయోజనాలను గాలికి వదిలేసారని, అదానీ వంటి కార్పొరేట్ సంస్థలకు లాభాలను కల్పిస్తూ దేశ సంపదను దోచుపెడుతున్నారని జంగాల మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్ ఆదేశాల మేరకే దేశంలో బిజెపి పాలన కొనసాగుతుందని ఈ పాలన దేశానికే ప్రమాదకరంగా మారిందని ఆయన అన్నారు. దేశంలో మోడీ పరిపాలనలో ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలందరూ ఉద్యమించాలని జంగాల అన్నారు. గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ పరిపాలనలో సంక్షేమం అటకెక్కిందని ఆయన విమర్శించారు. దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి బదులుగా ఆర్ఎస్ఎస్ బిజెపి మతతత్వ వారి మనువాద రాజ్యాంగాన్ని అమలుపరుస్తున్నారని ఆయన ఆరోపించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పై పోరాటంలో ఎర్రజెండా ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పేద ప్రజల కోసం కార్మికుల కర్షకుల రైతుల కోసం కమ్యూనిస్టుగా ప్రజలను కోసం యువజన విద్యార్థి మహిళల కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మండలంలోని గ్రామాలలో సిపిఐ పార్టీ ఎంతో బలవపేతంగా ఉండేదని సర్పంచులుగా, ఎంపీటీసీలుగా వార్డు మెంబర్లుగా, విద్యా కమిటీ చైర్మన్లుగా పనిచేసి గ్రామాల అభివృద్ధిలో సిపిఐ పార్టీ ఎనలేని కృషిచేసిందని తిరుపతయ్య కొనియాడారు. సిపిఐ పార్టీని బలోపేతం చేయాలని తిరుపతయ్య పిలుపునిచ్చారు. సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉత్సవాలలా మహాసభలను జరుపుకుంటున్నామని జాన్ బాబు అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల పూర్తవుతున్న తరుణంలో ఈ మహాసభలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆత్మకూరు గ్రామంలో వార్త కమ్యూనిస్టు పార్టీకి ఒక చరిత్ర ఉందని ఆయన అన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు దివంగత కామ్రేడ్ మద్రివాడ అయోధ్య రామయ్య గ్రామంలో 12 సంవత్సరాలుగా ఏకగ్రీవంగా సర్పంచ్ గా పనిచేశారని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి ఉచిత స్థలాన్నిచ్చి ఆయన దాతృత్వాన్ని చాటుకున్నారని కొనియాడారు. సిపిఐ పార్టీ ఎమ్మెల్యేగా వేములపల్లి శ్రీకృష్ణ పనిచేసిన కాలంలో ఆత్మకూరు గ్రామంలో కరెంటు, రోడ్లు డ్రైజే వ్యవస్థను ఆనాడు ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. వాసిరెడ్డి మల్లికార్జున రావు నాయకత్వంలో జాలాది ఆశీర్వాదం, పుట్ట కోటేశం, ఆకుల శివరామకృష్ణయ్య జాలాది జకరయ్య, జాలాది ప్రసాద్ నాయకత్వంలో సిపిఐ ని బలపరుస్తూ గ్రామంలో అభివృద్ధిలో భాగంగా పరిపాలన అందించేందుకు సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. ఆత్మకూరు గ్రామ మాజీ కార్యదర్శిగా జాలాది ప్రసాద్ గ్రామంలో 36 ఎకరాల భూమిని అదేవిధంగా ఎకరం నాలుగు సెంట్లు



భూమిని పేద ప్రజలకు పంపిణీ చేసిన ఘనత సిపిఐకే దక్కుతుందని జాన్ బాబు అన్నారు.ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సీరంగారాజు మాట్లాడుతూ అరవీరుల ఆశయాల నుంచి పుట్టుకు వచ్చిన నాయకుల మేము అని అన్నారు. భగత్ సింగ్ ఆశయాలతో రాష్ట్రంలోని విద్యార్థి లోకం పోరాటాలు నిర్వహించాలి అని విద్యార్థి లోకానికి చాటిచెప్పారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందారని దినేష్ విమర్శించారు. గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం మత తత్వ పార్టీగా మత విద్వేషాలను రగిలిస్తూ కులాలు మతాల మధ్య



గొడవలు పెడుతుందని ఆయన అన్నారు. ఆర్ఎస్ఎస్ ఎజెండాతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పయనిస్తుందని ఆయన ఆరోపించారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా తన గుజరాత్ పెట్టుబడిదారులైన అదాని, అంబానీలకు సంపద మొత్తం దోచి పెడుతూ నిరుద్యోగ యువతను మరొకసారి మోసం చేశారని దినేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం మృతి వీరులకు సంతాపాన్ని తెలియజేశారు. ఈ మహాసభలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి లు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, సిపిఐ సీనియర్ నాయకులు కాబోతు ఈశ్వరరావు, పంతగాని మరియదాసు, గజవల్లి వెంకటకృష్ణ, బత్తూరి మోహనరావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, గుమ్మ గంగమ్మ, జవ్వాది సాంబశివరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు జాలాది నవీన్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయికుమార్, జిల్లా కార్యదర్శి బంధారపు యశ్వంత్ శశి, సిపిఐ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



---

## రాజధానిలో

# రెచ్చిపోతోన్న మట్టి మాఫియా

**- రాత్రి వేళ పదుల సంఖ్యలో ప్రొక్లెయిన్లు, 50కు పైగా టిప్పర్లతో మట్టి అక్రమ తవ్వకాలు, ఆపై రవాణా**

**-గత వైకాపా పాలన మొదలు నేటికీ ఆగని మట్టి అక్రమ తవ్వకాలు**

**-ఒక్కో టిప్పర్ లారీ మట్టి రూ. 5వేలకు విక్రయం**

**ప్రతి రోజూ 750కు పైగా ట్రిప్పుల మట్టి రవాణా**

**ఒక్కో రోజు తరలి వెళుతున్న మట్టి విలువ రూ.37.50 లక్షలు**

**- గత ఐదేళ్ల కాలంలో రూ. 690కోట్ల విలువైన మట్టిని తరలించి సొమ్ము చేసుకున్న మట్టి మాఫియా.**

**-కొందరు అధికారులు, జర్నలిస్టులకు నెల మామూళ్లు చెల్లిస్తూ యధేచ్ఛగా మట్టి అక్రమ రవాణా**

అక్షర విజేత అమరావతి:
అమరావతి రాజధానిలో మట్టి అక్రమ దందా మూడు ప్రొక్లయినర్లు...ఆరు టిప్పర్లు చందంగా సాగుతోంది. గత వైకాపా ప్రభుత్వ హయాం నుంచి నేటి కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వరకూ సుమారు గత ఐదేళ్ల నుంచి రాజధాని ప్రాంతంలో మట్టి అక్రమ రవాణా యధేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. రాజధాని ప్రాంతంలో రహదారుల నిర్మాణం తవ్వుతున్న మట్టితో పాటు పక్కనే ఉన్న ఖాళీ స్థలాల్లో సైతం ప్రొక్లెయిన్ల సహాయంతో అక్రమంగా తవ్వకుని టిప్పర్ల సహాయంతో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. నిబంధనల ప్రకారం రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల్లో చేపడుతున్న రహదారుల నిర్మాణం కోసం తవ్వుతున్న మట్టిని ఈ ప్రాంతంలోనే వినియోగించాల్సి ఉంది. రాజధాని ప్రాంతంలోని నల్లమట్టి బాగా సారవంతమైంది కావడంతో వివిధ ప్రాంతాల్లోని రైతులు, గృహ యజమానులు దీన్ని కొనుగోలు చేసేందుకు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. దీంతో రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా పదుల సంఖ్యలో ప్రొక్లెయిన్లతో మట్టిని తవ్వి టిప్పర్లతో తరలిస్తున్నారు. ప్రొక్లెయిన్ యజమానుల మధ్య మనస్పర్ధలు



తలెత్తడంతో మట్టి కోసం దాడులు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయంటే మట్టి అక్రమ రవాణా ద్వారా వారికి ఏ స్థాయిలో ఆదాయం వస్తుందో అర్థం చేసుకోవచ్చు. రాజధాని గ్రామాలైన నవులూరు, యర్రబాలెం, కురగల్లు కృష్ణాయపాలెం, వెంకటపాలెం, మందడం, వెలగపూడి, లింగాయపాలెం, ఉద్దండరాయునిపాలెం, రాయపూడి, తుళ్లూరు, బోరుపాలెం, అబ్బురాజు పాలెం, నెక్కల్లు, అనంతవరం గ్రామాల నుంచి మట్టి అక్రమ రవాణా ఐదేళ్లుగా జోరుగా సాగుతూనే ఉంది.

**మామూళ్లు మత్తులో అధికారులు.**

రాజధాని గ్రామాల్లో మట్టి మాఫియా గత ఐదేళ్లుగా ఇష్టానుసారంగా మట్టిని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నా సంబంధిత శాఖల అధికారులు చూసీచూడనట్లు గా వ్యవహరిస్తోన్నారు. ప్రధానంగా కొందరి పోలీస్ అధికారులకు,సిబ్బందితో పాటు జర్నలిస్టులకు సైతం నెల మామూళ్లు చెల్లిస్తూ మట్టి మాఫియా ప్రతి రోజూ లక్షలాది విలువైన మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**రోజుకు సుమారు 750 ట్రిప్పులకు పైగా రవాణా...**

కాగా రాజధాని ప్రాంతంలో మట్టి మాఫియా పదుల సంఖ్యలో ప్రొక్లెయిన్లను ఏర్పాటు చేసుకుని సుమారు 50కు పైగా టిప్పర్ లారీ లతో ప్రతి రోజూ సగటున ఒక్కో టిప్పర్ 15ట్రిప్పుల లెక్కన మొత్తం 750 ట్రిప్పుల మట్టిని తరలిస్తున్నారు. ఒక్కో టిప్పర్ లారీ మట్టికి రూ. 5వేలు చొప్పున 750 ట్రిప్పులకు రూ.37.50 లక్షల ఆదాయాన్ని పొందుతున్నారు. ఈ లెక్కన నెలకు రూ. 11.25 కోట్ల విలువైన మట్టిని సొమ్ము చేసుకుంటున్నారు. గత ఐదేళ్ల కాలంగా రూ. 690కోట్ల విలువైన మట్టిని దోచుకున్నారంటే మట్టి మాఫియా దందా ఎలా కొనసాగుతోందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు మట్టి మాఫియాపై ఉక్కుపాదం మోపే విధంగా రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ తగు ఆదేశాలు జారీ చేయాలని పలువురు రాజధాని గ్రామ రైతులు కోరుతున్నారు.

---

## గోవా గవర్నర్గా అనంద గజపతిరాజు నియముకం పట్ల హర్షం వ్యక్తం చేసిన యనమల రామకృష్ణుడు, దివ్య లు..







అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం సీనియర్ నేత కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియామకం పట్ల తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ విఫ్ యనమల దివ్య హర్షం వ్యక్తం చేశారు.సమకాలీకులు అశోక్ గజపతిరాజు కు యనమల ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు దేశం పార్టీ అగ్రనేత కు సముచిత స్థానం కల్పించడం అభినందాయకమని యనమల పేర్కొన్నారు.

## ఏ పి యల్ కు కావలివాసి “భార్గవ్ మహేష్” ఎంపిక.

### -కె సిఏ కోచ్ రాజశేఖర్ పర్యవేక్షణ లో శిక్షణ




కావలి,
ఏ పి యల్ (ఆంధ్ర ప్రీమియం లీగ్) కు కావలి పట్టణం నుండి “భార్గవ్ మహేష్” ను కాకినాడ కింగ్స్ జట్టు కొనుగోలు చేసింది.గత ఏడాది భార్గవ్ అండర్ 19 రాష్ట్ర స్థాయిలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున ఆడటం జరిగింది.ప్రస్తుతం అండర్ 19 జోన్స్ లో ఆడుతున్నారు.
కె సి ఏకోచ్ రాజశేఖర్ పర్యవేక్షణలో శిక్షణ తీసుకుంటున్నారు.పట్టణంలో పలువురు భార్గవ్ ను అభినందించారు.

# సమాన పనికి సమాన వేతనం

## -ఏఐటీయూసీ డిమాండ్

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (ఏలూరు): పురపాలక, నగరపాలక సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఇంజనీరింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ధర్నా ఉద్దేశించి ఏఐటి యు సి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఏ అప్పలరాజు లు మాట్లాడుతూ మున్సిపాలిటీ, కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔర్సోర్సింగ్ ఉద్యోగులకు చెల్లించే జీతభత్యాలలో చాలా వ్యత్యాసాలు ఉన్నాయని అన్నారు. అందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కనీస వేతనాలు అమలు చేస్తామని , సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చిందని ఆ హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకొని తక్షణమే అమలు చేయాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు . రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా 15వ తేదీన చలో విజయవాడ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు పి. కిషోర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఒక ప్రక్క కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను మీరు పర్మినెంట్ ఉద్యోగులు కాదు కాబట్టి, కనీస వేతనాలు కూడా ఇవ్వటం లేదని ప్రకటిస్తున్న ప్రభుత్వాలు. అదే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాల్సి వచ్చేసరికి ఉద్యోగులకు సంక్షేమ పథకాలు వర్తించవని నిలిపి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ద్వంద్వ వైఖరి విరినాడాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అమలు చేయాలని కోరారు. కార్మికులకు నష్టదాయకమైన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా




కోశాధికారి పుప్పాల కన్నబాబు, నాయకులు బుగత జగన్నాథరావు, పోలా భాస్కరరావు, మున్సిపల్ యూనియన్ నాయకులు బి నారాయణ రావు, ఎస్. శ్రీనివాస రావు, డి వేంకటేశ్వర రావు, ఎస్ కె ఆలీ, ఎన్ అశోక్, డి వెంకట్, ఎస్ కె. మస్తాన్, కేవీ. రామయ్య, ఏం ఎస్ బాజీ, డి ప్రసాద్, ఎస్ వెంకన్న, కె సాంబ, అమర్నాథ్, ఫెడారివంశీ, జానకిరామ్ ,. కాకాని సుబ్బారావు. జిజ్జువరపు ప్రవీణ్ , గండిగవరాజు, మిరియాల రాజు పాల్గొన్నారు. ధర్నా అనంతరం డిఆర్ఓ విశ్వేశ్వరరావు ని కలిసి వినతి పత్రం సమర్పించారు

# పేటలో ప్లాస్టిక్ వాడకంపై మున్సిపల్ అధికారులు దాడులు

## -ప్లాస్టిక్ పై వచ్చిన వార్తలు స్పందించిన మున్సిపల్ కమిషనర్

అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణంలో ప్లాస్టిక్ విక్రయాలు జరుపుతున్న వ్యాపార సంస్థలపై మున్సిపల్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీహరి ఆదేశాల మేరకు రెండు బృందాలుగా విడిపోయిన అధికారులు, పట్టణంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేశారు.
ఈ తనిఖీలలో లక్షల సంఖ్యలో ప్లాస్టిక్ గ్లాసులు, టీ కప్‌లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు హాని కలిగించే ప్లాస్టిక్ వస్తువులను వాడితే మున్సిపల్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

**ప్లాస్టిక్ వాడకంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ శ్రీహరి**
ప్లాస్టిక్ వాడకంపై వస్తున్న వార్తలకు మున్సిపల్ కమిషనర్ శ్రీహరి స్పందించారు. ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణ పరిరక్షణపై ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపారు. ప్లాస్టిక్ రహిత పట్టణంగా చిలకలూరిపేటను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ దాడులు కొనసాగుతాయని తెలిపారు.

**కమిషనర్‌ను అభినందించిన వార్డు సచివాలయ సిబ్బంది, మెప్మా ప్రతినిధులు**
మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్లాస్టిక్ నిషేధంపై కమిషనర్ శ్రీహరి తీసుకున్న



చర్యలను వార్డు సచివాలయ సిబ్బంది, మెప్మా (%వీజ్యూహీూ%) ప్రతినిధులు చప్పట్లతో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు ను అభినందించారు

# పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్

అక్షర విజేత పల్నాడు జిల్లా
ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 75 ఫిర్యాదులు అందాయి.
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు. దుర్గి మండలం దుర్గి గ్రామానికి చెందిన షైక్ జానీ బేగం భర్త అయిన షేక్ నాగుల్ మీరా మరణించగా అతని పేరు మీద ఉన్న ఫోన్ నెంబర్ వాడుతున్నట్లు, ఆ నెంబర్ కు ఒక అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి తన వద్ద బంగారం ఉన్నదని మీరు సదరు బంగారం టెస్టింగ్ చేయించుకోమని రెండు కాయిన్స్ ఇస్తానని ఫోన్ సంభాషణలో మాట్లాడినట్లు, తద్వారా ఫిర్యాది తన చెల్లెలి భర్త తో మాట్లాడించగా ఆ అజ్ఞాత వ్యక్తి బళ్ళారి రమ్మని చెప్పగా రెండు కాయిన్స్ తెచ్చుకొని ఫిర్యాది మరియు ఫిర్యాదు చెల్లెలు భర్త హైదరాబాదులో టెస్టింగ్ చేయించినట్లు అది మేలిమి బంగారం అని నమ్మకం కుదిరిన తరువాత ఫిర్యాదు మరియు ఫిర్యాది చెల్లెలు భర్త ఇరువురు బళ్ళారి వెళ్లి వారి వద్ద ఉన్న 15,00,000/- రూపాయలు ఇచ్చి 250 గ్రాముల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు, ఆ తరువాత హైదరాబాదులో టెస్ట్ చేయించగా అది నకిలీ బంగారం అని రుజువు కావడంతో ఆ అజ్ఞాత వ్యక్తికి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ అయినట్లు, అంతట ఫిర్యాది మోసపోయినట్లు భావించి తగిన న్యాయం కొరకు ఈ రోజు ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.
పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామానికి చెందిన వీరవల్లి హనిమిరెడ్డి అదే గ్రామానికి చెందిన పెద్ద వీరారెడ్డి భార్య అయిన నాగేంద్రం అను ఆమెకు 1,20,000/- రూపాయలు అప్పుగా ఇచ్చినట్లు, కానీ అసలు మరియు వడ్డీ చెల్లించకుండా భార్యాభర్తలు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వారు ఫిర్యాదితో మీకు దిక్కున చోట చెప్పుకో అని బెదిరించి భయభ్రాంతులకు గురిచేస్తున్నందుకుగాను వృద్ధాప్య వయసులో ఉన్న ఫిర్యాది తనకు తగిన న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది గురజాలకు చెందిన నట్టువ సంధ్యారాణి కు 8 సంవత్సరాల క్రితం వివాహం అయినట్లు, ప్రస్తుతం గురజాల నందు ఎ యన్ ఎం గా పనిచేస్తున్నట్లు, ఫిర్యాదికి వివాహం అయినప్పటి నుండి పిల్లలు కలుగనందుకు గాను భర్త అయిన దాసరి వెంకట జనార్ధన్ రావు మరియు అత్తమామలు అనేక సార్లు శారీరకంగా మానసికంగా వేధించినట్లు, ఇదే విషయమై ఏచూరి శ్రీనివాసరావు, మందపాటి రమేష్ రెడ్డి వచ్చి పరిష్కరించినను వేధింపులు ఆపకుండా ఫిర్యాది భర్త అయిన జనార్ధన రావు వేరే మహిళతో సంబంధం పెట్టుకొని బిడ్డను కనినట్లు, కావున పెద్దల సమక్షంలో పెళ్లి సమయంలో ఇచ్చిన కట్నం 10,00,000/- రూపాయలు, బంగారం ఇస్తామని ఒప్పుకొనగా అత్తగారింటికి వెళ్లిన ఫిర్యాదిని డబ్బులు బంగారం ఇవ్వము అని సామాన్లు బయటకు వేసినట్లు, ఫిర్యాదు ఉద్యోగం చేసుకుంటున్న వద్దకు వచ్చి విడాకులు ఇవ్వకపోతే నిన్ను చంపుతాను అని బెదిరిస్తున్నందుకు
గాను ఈ రోజు ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. క్రోసూరు మండలం నాగవరం గ్రామానికి చెందిన చెరుకూరి నాగలక్ష్మి ది.27.10.2022 వ తేదీన చోల ఫైనాన్స్ నందు ఇంటి లోన్ కొరకు 1,60,000/- రూపాయలు తీసుకున్నట్లు, ప్రస్తుతం ఫిర్యాది భర్త చనిపోయి ఇబ్బంది పడుతున్నట్లు,



ఇద్దరు ఆడపిల్లలు కలిగిన ఫిర్యాది వద్దకు జానకిరామ్, క్రాంతి గోపి అనే వ్యక్తులు వచ్చి ఫైనాన్స్ నందు తీసుకున్న డబ్బులు కట్టమని వేధిస్తున్నట్లు, రాత్రులు ఇంటి కి వచ్చి రకరకాలుగా దుర్భాషలాడుతున్నందుకు గాను తగిన న్యాయం చేయవలసిందిగా ఎస్పీని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.పిడుగురాళ్ల పట్టడానికి చెందినటువంటి కొత్త శివన్నారాయణకు సత్తెనపల్లి పట్టణమునకు చెందిన జోగిపర్తి రవికుమార్, జోగిపర్తి వెంకటేష్, జోగిపర్తి అనిల్ అను ముగ్గురు ఏపీఓబీఎంఎంఎస్ స్కీం నందు లోన్ ఇప్పిస్తామని దఫాల వారీగా 1,65,000/- రూపాయల నగదు గూగుల్ పే ట్రాన్సాక్షన్ నందు తీసుకొని లోన్ ఇప్పించకుండా మోసం చేసినట్లు డబ్బులు అడిగితే బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తూ దౌర్జన్యానికి దిగి దాడి చేసినట్లు మరియు మీకు దిక్కున చోట చెప్పుకో అని అసభ్యకరంగా తిట్టినందుకుగాను ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహాయ సహకారాలు అందించారు.
అదే విధంగా దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారుల కొరకు భోజన ఏర్పాట్లు చేశారు.



## పెద్ద వడ్లపూడి గంగనమ్మ గుడి సమీపంలో

# రోడ్డు పక్కన ఉన్న ఇంట్లో భారీ చోరీ.

అక్షర విజేత మంగళగిరి:
తెల్లవారుజామున ఇంటి వెనుక తలుపు పగ్గలకొట్టి ఇంట్లో 100 గ్రాములు పైగా బంగారం , 3 కేజీల వెండి ఆభరణాలు,50 పట్టు చీరలు , 2 లక్షలు పైగా నగదు దోచుకెళ్లిన దొంగలు ఎదురు ఇంటి వారు పోలీసులకు సమాచారం అందించిన మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించిన మంగళగిరి గ్రామీణ పోలీసులు ఇంట్లో ఉండే వారు ఊరు వెళ్ళటం గమనించి చోరీ చేసినట్లు అనుమానం

# కార్మిక సంక్షేమ బోర్డు నిర్ణయం హర్షనీయం

## -ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమ సుందర్



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: అపరిష్కృతంగా ఉన్న కార్మికుల దరఖాస్తుల పరిష్కారానికి భవననిర్మాణ కార్మిక సంక్షేమబోర్డు సానుకూలంగా స్పందించడంపై ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ హర్షం వ్యక్తం చేశారు. తాడేపల్లిగూడెం మండలం మాధవరంలో సోమవారం నిర్వహించిన గోదావరి గ్రామీణ భవననిర్మాణ కార్మికసంఘం ఎఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశానికి యూనియన్ అధ్యక్షుడు గంధం సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సోమసుందర్ మాట్లాడుతూ భవననిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరణ కోసం ఎఐటియుసి భవననిర్మాణ కార్మికసంఘం ఐదేళ్లుగా సాగించిన పోరాటం ఎట్టకేలకు ఫలించిందని, కూటమి ప్రభుత్వం బోర్డుకు చైర్మన్ ను నియమించడంతో బోర్డు పని చేయడం ప్రారంభించిందని అన్నారు. పెండింగు క్లెయిమ్ లను పరిష్కరించడానికి వెంటనే తగు చర్యలు తీసుకుంటున్నట్లు చైర్మన్ వలవల బాబ్జీ ఇటీవల ప్రకటించడంతో కార్మికులలో ఉత్సాహం వ్యక్తం అవుతోంద న్నారు. పరిష్కార ప్రక్రియను త్వరితగతిన మొదలుపెట్టి, పెండింగు దరఖాస్తులను పరిష్కరించడంతో పాటు, కొత్త సభ్యుల నమోదును మరింత సులభతరం చేయాలని, గ్రామ సచివాలయాల్లో నమోదుకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. బోర్డు పనితీరును మెరుగుపరిచి పటిష్టం చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లా భవననిర్మాణ కార్మికసంఘం కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డులో గతంలో సభ్యులుగా చేరినవారు కాలపరిమితి ముగిసేలోగా సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని, కొత్త సభ్యులను నమోదు చేసేందుకు గ్రామాలలోని యూనియన్ కమిటీలు శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఎఐటియుసి ఏరియా కమిటీ కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు కల్పించే సదుపాయాల గురించి మొత్తం కార్మికులకు అవగాహన కల్పించే బాధ్యత యూనియన్ కార్యకర్తలు తీసుకోవాలని, సంఘం బలంగా ఉంటే కార్మిక హక్కులను కాపాడుకోవచ్చని, సంక్షేమం అందరికీ అందేటట్లు చూడవచ్చని అన్నారు. సంఘం అధ్యక్షుడు గంధం సత్యనారాయణ, కార్యదర్శి తాతకుంట్ల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పాలూరి సుబ్రహ్మణ్యం, కోశాధికారి కంకిపాటి రాజు, ఏరియా కమిటీ సభ్యులు గోపిరెడ్డి నాగ చంద్రరావు, రుద్రా శ్రీనివాస్, తదితరులు మాట్లాడారు. ఈరెళ్ళ పోతురాజు, మంచాల ఏసు, గంద్రోతు హనుమంతు రుద్ర నాగరాజు, చింతల రాజు మద్దుకూరి నాగు , సింగవరపు సునీల్ , తోట మహేష్ ,గోపిరెడ్డి నరేష్, అల్లాడి రాజేష్ , ఎన్. సత్యనారాయణ , పోనుబోయిన హరిశ్చంద్ర, కూనపాముల శేఖర్ , అడపా సూరిబాబు పాల్గొన్నారు. మాధవరం, నందమూరు , నవాబుపాలెం జగ్గన్నపేట, అమృతపురం ఎల్. అగ్రహారం, ఆరుగొలను మారంపల్లి, కొత్తూరు గ్రామ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

# పోగొట్టుకున్న బ్యాగ్ మరియు ఫోన్ రికవరీ...

## గంటల వ్యవధిలో రికవరీ చేసి బాధితులకు అందజేసిన ఎస్ఐ. శివరామకృష్ణ.

అక్షరవిజేత ,ఎడ్లపాడు :ఎడ్లపాడు మండల పరిధిలోని
కొండవీడు చిల్డ్రన్ పార్క్ సందర్శనకు పర్చూరు (బాపట్ల జిల్లా) కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు ,జూలై 13,రాత్రి 7 గంటల సమయంలో,కొండవీడు చిల్డ్రన్ పార్క్ సందర్శనకు వెళ్లి, అక్కడ తన బ్యాగ్ మరియు సెల్ ఫోన్ పోయాయని రాత్రి 9 గంటలకు ఎడ్లపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే ఎస్ఐ శివరామకృష్ణ మరియు సిబ్బంది హెడ్ క్వార్టర్స్‌ను సంప్రదించి, మొబైల్ లొకేషన్ సాయంతో ఒక గంట వ్యవధి లో బ్యాగ్ మరియు ఫోన్ ను కొండవీడు సమీపంలోనీ అరటి తోటలో గుర్తించి



తిరిగి శ్రీనివాసరావు కి అప్పగించడం జరిగింది.ఈరోజు మరొక ఫిర్యాదు మధ్యాహ్నం 12 గంటలకు తిమ్మాపురం గ్రామానికి చెందిన హార్టికల్చర్ అసిస్టెంట్ షైఖ్ ఐషా తమ మొబైల్ పోయినట్లు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన ఎస్ఐ హెడ్‌క్వార్టర్స్ సహాయంతో ఫోన్ లొకేషన్‌ను ట్రేస్ చేసి 12:30 గంటలకు మొబైల్‌ను గుర్తించి వారికి అప్పగించడం జరిగింది.ఈ రెండు ఘటనల్లో కూడా పోలీసుల వేగవంతమైన చర్యలతో ప్రజల ఆస్తి సురక్షితంగా తిరిగి అందించబడింది.ఈ సందర్భంగా బాధితులు పోలీసుల సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఎడ్లపాడు ఎస్సై శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రజలు తమ విలువైన వస్తువులపై జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి నష్టం జరిగినా వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరుతున్నాము అని తెలిపారు.

# పేటలో 'తల్లికి వందనం'పై ముమ్మర కసరత్తు

## -రెండు రోజుల్లో అర్హు లందరికీ ఆన్‌లైన్ చేయాలని ఛైర్మన్ ఆదేశం

అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ నందు ఈరోజు మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ఒక అత్యవసర సమావేశం జరిగింది. మున్సిపల్ ఛైర్మన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ సిబ్బంది, ఎడ్యుకేషన్ సెక్రటరీస్, వీఆర్వోలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.
ముఖ్యంగా 'తల్లికి వందనం' పథకానికి సంబంధించి పట్టణంలోని అర్హత కలిగిన వారందరికీ రెండు రోజుల్లో విచారణ జరిపి, వారందరినీ అర్హులుగా గుర్తించి ఆన్‌లైన్ చేయాలని మున్సిపల్ ఛైర్మన్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**అర్హత నిర్ధారణకు స్పష్టమైన ఆదేశాలు**
- పొలాలు, స్థలాలకు సంబంధించి అర్హతలను నిర్ధారించడానికి వీఆర్వోలు బాధ్యత వహిస్తారు.
- ఇంటి పన్నులకు సంబంధించి మున్సిపల్ సిబ్బంది విచారణ జరుపుతారు.
- పట్టణంలోని గృహాల ఎలక్ట్రిసిటీకి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులు పరిశీలిస్తారు.

అర్హులైన వారందరికీ అర్హత కల్పించాలని, అదే సమయంలో ఆధార్‌లో లేని ఆస్తులను తొలగించి, ఈ పనిని రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఛైర్మన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

**పి.4 సర్వే, ఇంటి స్థలాలపై అవగాహన**
అంతేకాకుండా, పట్టణంలో పి.4 సర్వే గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. అలాగే, ఇంటి స్థలాలకు సంబంధించి ప్రజలకు పూర్తి సమాచారం అందించి అవగాహన పెంపొందించాలని సూచించారు.



# చిలకలూరిపేటలో అడ్డూ అదుపూ లేకుండా ప్లాస్టిక్ వాడకం

## -ప్రజారోగ్యం, పర్యావరణానికి తీవ్ర ముప్పు!

అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణంలో ప్లాస్టిక్ వాడకంపై అధికారులు, సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ కొరవడటంతో పరిస్థితి అదుపు తప్పుతోంది. నిబంధనలు ఉన్నప్పటికీ, ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు నామమాత్రంగానే ఉన్నాయని, దీనివల్ల ప్రజారోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని స్పష్టమవుతోంది.

**టీ కోట్లలో ప్లాస్టిక్ గ్లాసుల వినియోగం**

**ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం**

పట్టణంలో అత్యంత సాధారణంగా కనిపించే దృశ్యం టీ దుకాణాల్లో ప్లాస్టిక్ గ్లాసుల వినియోగం. నిత్యం వేలాది మంది ప్రజలు ఈ ప్లాస్టిక్ గ్లాసుల్లో టీ తాగుతున్నారు. వేడి పానీయాలు ప్లాస్టిక్‌తో కలవడం వల్ల రసాయన కాలుష్యం జరిగి, ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. జీర్ణ సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులు కూడా దీనివల్ల రావచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. పట్టణంలో ఇన్ని అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజలు తమ ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా ప్లాస్టిక్ గ్లాసుల వాడకాన్ని కొనసాగించడం ఆందోళన కలిగిస్తోంది.

**పట్టించుకోని అధికారులు, కానరాని సచివాలయం సిబ్బంది**

ప్లాస్టిక్ నిషేధం, నియంత్రణపై ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ, చిలకలూరిపేటలో వాటి అమలు శూన్యం. మునిసిపల్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది ప్లాస్టిక్ వాడకాన్ని నివారించేందుకు తనిఖీలు నిర్వహించడం గానీ, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం గానీ చేయడం లేదు. దీనితో వ్యాపారులు, ప్రజలు ఎటువంటి భయం లేకుండా ప్లాస్టిక్‌ను విచ్చలవిడిగా వాడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం పర్యావరణ వినాశనానికి దారితీస్తోంది.

**ప్రజల్లో కొరవడిన చైతన్యం: మూగ జీవులకు మరణశాసనం**

ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి జరిగే నష్టంపై పట్టణ ప్రజల్లో కూడా పెద్దగా అవగాహన, చైతన్యం కనిపించడం లేదు. వాడిపారేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు డ్రైనేజీలను పూడ్చివేయడం, భూమిని, నీటిని కలుషితం చేయడం వంటివి జరుగుతున్నాయి. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఆహారంగా భావించి తింటున్న ఆవులు, కుక్కలు వంటి మూగ జీవులు తీవ్ర అనారోగ్యాలకు గురై మృత్యువాత పడుతున్నాయి. ఇది పర్యావరణ సమతుల్యతకు పెద్ద ముప్పుగా మారుతోంది.పట్టణ ప్రజలు తమ ఆరోగ్యం, భవిష్యత్ తరాల క్షేమం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయ వస్తువులను







వినియోగించడం అత్యవసరం. అధికారులు కూడా తక్షణమే స్పందించి, ప్లాస్టిక్ నియంత్రణ చర్యలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే చిలకలూరిపేటలో ప్లాస్టిక్ కాలుష్యం మరింత ఉధృతమై, తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది.

# సానుభూతి మాటలవద్దు... ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలి.. -వెంటనే ప్రభుత్వం స్పందించాలి..

అక్షర విజేత మంగళగిరి:
ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుభూతి మాటలతో గందరగోళపరుస్తుందని వెంటనే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా సోమవారం మంగళగిరి కార్పొరేషన్ ఎదుట గల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి అనేక పర్యాయములు తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. సమ్మె ప్రారంభించగానే పరిష్కరిస్తామని మాటలు చెప్పడం కాదని వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొన్ని చోట్ల అధికారులు ఇంజనీరింగ్ కార్మికులను బెదిరిస్తున్నారని, బెదిరిస్తే బెదిరిపోయే కార్మికులు కాదని ఆయన అన్నారు. బెదిరింపులు ఆపేసి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో, కూటమి ప్రభుత్వ హయాంలో అనేకసార్లు శాంతియుతంగా నిరసనలు తెలియజేసి, ధర్నాల రూపంలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రావడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు చేస్తున్న సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. నెలకు 13 వేల రూపాయలతో ఎలా జీవనం కొనసాగిస్తారని అన్నారు. వెంటనే ప్రభుత్వం వేతనాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నీ ఇంజనీరింగ్ కార్మికులకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళగిరిలో కార్మికులను బెదిరిస్తే చూస్తూ ఊరుకోమని సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్లే కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మంగళగిరి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్పొరేషన్ కార్యాలయం నుండి ప్రారంభమై దేవస్థానం రోడ్డు, గాలిగోపురం మీదగా మెయిన్ బజార్, మిద్ది సెంటర్, అన్నపూర్ణ థియేటర్ మీదుగా గౌతమ్ బుద్ధ రోడ్డుకు చేరుకొని అక్కడనుండి మరల కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. కాగా ర్యాలీని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వివి జవహర్లాల్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఫెడరేషన్ నాయకులు ఎం శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు, వి శ్రీనివాసరావు, కే సాంబశివరావు, ఎస్ నాగరాజు, పి రాము, కేదార్నాథ్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని జగన్ దివాళా తీయించినా... జనం కోసం చంద్రబాబు కష్టపడుతున్నారు : ప్రత్తిపాటి

- చంద్రబాబు నాయకత్వమే రాష్ట్రానికి మేలన్న పవన్ వ్యాఖ్యలపై ఆలోచన చేయండి :ప్రత్తిపాటి.
- గతంలో జరిగిన నష్టాన్ని గుర్తించకుండా ఇంకా దోపిడీదారులకే వంతపాడితే ఎలా? : ప్రత్తిపాటి.
- ప్రవాసాంధ్రులు.. సంపన్నులు పీ-4లో భాగస్వాములై.. నియోజక అభివృద్ధికి సహకరించాలి : ప్రత్తిపాటి.



అక్షర విజేత జంగాలపల్లి, తూబాడు, నాదెండ్ల
రాష్ట్రాన్ని పాలిస్తున్నది జవాబుదారీ ప్రభుత్వమని, ప్రజలు ఐక్యంగా ఉండి ప్రభుత్వ పథకాలతో పాటు, అభివృద్ధి నిధులు సాధించుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. నాదెండ్ల మండలంలోని నాదెండ్ల,



తూబాడు, జంగాలపల్లి గ్రామాల్లో సోమవారం ఆయన సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ప్రత్తిపాటి, తూబాడులో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, డ్రైనేజ్ లు, రూ.20.80 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ ను ప్రారంభించారు. రూ.6 లక్షలతో నాదెండ్ల పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్ కు వేసే మంచినీటి పైప్ లైన్ పనులకు శంఖుస్థాపన చేసిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.

**జగన్ రాష్ట్రాన్ని దివాళా తీయించినా.. ప్రజల సంతోషం కోసం చంద్రబాబు కష్టపడుతున్నారు**

జగన్ దెబ్బకు పూర్తిగా దివాళా తీసిన రాష్ట్రాన్ని చంద్రబాబు ఏవిధంగా గట్టెక్కిస్తున్నారో, ప్రజల ముఖాల్లో ఆనందం కోసం సంక్షేమపథకాలు ఎలా అమలుచేస్తున్నారో అందరూ ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రతి తల్లి తన బిడ్డల చదువులకోసం పడే కష్టాన్ని గుర్తించే మంత్రి లోకేశ్ అర్హత కలిగిన ప్రతి మహిళకు తల్లికి వందనం ఆర్థికసాయం అందిస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. జగన్ ఐదేళ్లపాటు ప్రజల ముఖం కూడా చూడలేదని, కానీ చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లు ఎప్పుడూ ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు.

**లిఫ్ట్ ల నిర్వహణను ప్రైవేట్ సంస్థకు అప్పగించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తాం..**

నియోజకవర్గంలోని 55 లిఫ్ట్ లను సక్రమంగా నిర్వహించేలా ఒక ప్రైవేట్ సంస్థకు అప్పగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్న ప్రత్తిపాటి, జనం అభిప్రాయాల ప్రకారమే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇప్పటికే కాలువలు, వాగులను బాగుచేయడం జరిగిందన్నారు. 2019 ఎన్నికల్లో చేసిన పొరపాటు ప్రజలు మరలా చేయకూడదని, ముక్కూ..ముఖం తెలియనివారికి కొందరు ఓటేస్తే, అందరూ నష్టపోయారని ప్రత్తిపాటి తెలిపారు. ఇప్పటికీ అభివృద్ధి గురించి ఆలోచించకుండా, కొంతమంది దోపిడీదారులకే వంతపాడుతున్నారని, అలాచేసే వారు మరింత నష్టపోతారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**చంద్రబాబు నాయకత్వంతోనే రాష్ట్రానికి మేలన్న పవన్ వ్యాఖ్యలపై ఆలోచించండి**

చంద్రబాబు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెంది భూములధరలు పెరుగుతాయని, పంట ఉత్పత్తులకు మంచి ధరలు లభించి రైతులు బాగుపడతారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. నాయకులు.. ప్రజలు ఐక్యంగా లేకపోతే వారితో పాటు భావితరాలు కూడా నష్టపోతాయనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. రాష్ట్రం... ప్రజలకోసమే చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తున్నాను అన్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై అందరూ ఆలోచించాలన్నారు.

**నాదెండ్ల ప్రజలకు ఒక్క నెలలోనే రూ.2కోట్ల లబ్ధికలిగింది..**

ఒక్క నాదెండ్ల గ్రామ ప్రజలకే ఒక నెలలోనే రూ.2కోట్లకు పైగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత కూటమిప్రభుత్వానిదని ప్రత్తిపాటి చెప్పారు. ఈ లెక్కన రాష్ట్రంలోఎన్ని గ్రామాలుంటాయో.. ఎందరు ప్రజలకు... ప్రభుత్వం ఎంత సాయం అందిస్తోందో ఆలోచించాలన్నారు. ఆర్థిక సమస్యలున్నా కేవలం ప్రజల సంతోషం కోసమే ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలతో పాటు.. మరెన్నో పథకాలు అమలు చేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. నాదెండ్లకు చెందిన ఎన్నారైలు పీ-4లో భాగస్వాములై పేదకుటుంబాలకు అండగా నిలవాలని ప్రత్తిపాటి కోరారు. నియోజకవర్గంలో పేదకుటుంబాలు ఆర్థికంగా బలపడితే, చిలకలూరిపేట అభివృద్ధిలో భాగస్వాములైనట్టేనని




ప్రత్తిపాటి స్పష్టంచేశారు. నాదెండ్ల గ్రామం అభివృద్ధిలో ఇతర గ్రామాలకు రోల్ మోడల్ గా నిలవాలంటే ప్రజలంతా ఒకే తాటిపై ఉండాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, నల్లమోతు హరిబాబు, బసవయ్య, దగ్గుమల్లి సాంబయ్య, యాసిన్, వెంకటేశ్వర్లు, చెన్నుపాటి, నాగేశ్వరరావు, ఇన్నారెడ్డి, జ్ఞాన్ రెడ్డి, రాజు, సౌరెడ్డి, లక్ష్మీ రెడ్డి, కొండలు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కరేడు భూసేకరణపై అపోహలు వద్దు అసత్య ప్రచారాలను నమ్మవద్దు

## - మీ అందరికీ అండగా నేనుంటా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## -ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం









ఉలవపాడు,
ఇండోసోల్ కంపెనీకి సంబంధించి కరేడు ప్రాంత భూముల సేకరణలో ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకుండా చూసే బాధ్యత తనదని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టమైన హామీ ఇచ్చారు.ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని టెంకాయచెట్లపాలెం గ్రామంలో సోమవారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.. గ్రామస్తులు తమకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తారని ప్రజలకు ఎమ్మెల్యే తెలియజేశారు..

ఈ సందర్భంగా గ్రామస్తులు భూ సేకరణ గురించి ప్రస్తావించగా ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వంతో అనేక సార్లు చర్చించి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు.. భూ సేకరణలో భాగంగా పల్లెపాలెం టెంకాయచెట్లపాలెం, బట్టిసోమయ్యయపాలెం, కొత్తపల్లిపాలెం రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు..
అభివృద్ధిని ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిందేనని అదే సందర్భంలో ప్రభుత్వానికి మనమందరం సహకరించాలన్నారు.ఒక రైతు బిడ్డగా రైతుల కష్టాలు బాధలు తనకు తెలుసు అన్నారు. భూ సేకరణ విషయంలో ఎవరి మాటలు నమ్మవద్దని అసత్య ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచించారు. ఏది ఏమైనా రైతుల ప్రయోజనాలే తనకు ముఖ్యమని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోని పెన్షన్ల పెంపుదల, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంత మందికి తల్లికి వందనం పథకం, నిరుద్యోగులు కొరకు: డీఎస్సీ, రైతుల పెట్టుబడి సహాయం కింద త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నిధులు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందని ఎమ్మెల్యే గారు తెలియజేశారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతి ఒక్క: హామీని నెరవేర్చటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చెందించేందుకు ప్రపంచం లోని మేటి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకురావడానికి యువ నాయకులు, మంత్రివర్యులు నారా లోకేష్ కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే తెలియజేశారు..కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమానికి గ్రామస్తులు తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు.అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోవటం ఖాయమని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోడూరు ఆదాము, వాయల అంకయ్య, పామంజి రామదాసు, వాయిల శ్రీను, ఆవుల యానాది, బాలమురళి, పామంజి పోలిశెట్టి, పోలుబోయిన శ్రీను, కన్నా ప్రసాద్, రాంబాబు, మెట్ట శ్రీనివాసుల రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# బదిలీపై వెళ్తున్న సచివాలయ సిబ్బందికి ఘనసన్మానం

## -వారి సేవలు మరువలేనివి:గ్రామస్తులు

## -ఎక్కడ పనిచేసినా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలి: ఎంపీడీవో వెంకటేశ్వర్లు

## -పోట్లూరు వదిలి వెళ్లడం బాధగా ఉంది: బదిలీపై వెళ్తున్న సిబ్బంది





గుడ్లూరు, : పొట్లూరు సచివాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై పలు మండలాలకు వెళ్తున్న సచివాలయ సిబ్బందికి సోమవారం సాయంత్రం గణ సన్మానం నిర్వహించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న పంచాయితీ కార్యదర్శి మీనా,వెల్ఫేర్ అసిస్టెంట్ రాజేష్, డిజిటల్ అసిస్టెంట్ రామకోటయ్య , హార్టికల్చర్ అసిస్టెంట్ వెంకట్రావు, ఏఎన్ఎం ఏద్మావతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రమణి దీప్తి, మహిళా పోలీస్ లక్ష్మిసుధ లను శాలువాలతో సత్కరించి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని ఎక్కడ పనిచేసినా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని అన్నారు. ఐదు సంవత్సరాలుగా కోట్లూరు గ్రామ సచివాలయంలో విధులు నిర్వహించి మరో ప్రాంతంకి బదిలీపై వెళ్లడం బాధాకరంగా ఉందని వారు అన్నారు అవకాశం వస్తే పొట్లూరుకు రావాలని కోరుకొనున్నట్లు వారు తెలిపారు. ఐదు సంవత్సరాలుగా తమను నొప్పించకుండా పనిచేశారని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ నాయకులు పూసపాటి వెంకటేశ్వర రాజు, పాజర్ల సర్పంచ్ పాటి వెంకటేశ్వర్లు, పొట్లూరు ఉపసర్పంచ్ పులిపాటి ఈశ్వరయ్య, నాయకులు రహమతుల్లా, శ్రీనివాసరాజు, సిహెచ్ శ్రీనివాసరాజు, రామరాజు, నాగరాజు, డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మిలత, సచివాలయం సిబ్బంది,పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. బదిలీపై వెళ్తున్న ఐదు సంవత్సరాలు పనిచేసినందుకు గుర్తుగా ప్రతి ఒక్కరు కొన్ని రకాల చెట్లను సచివాలయానికి అందజేయనున్నట్లు తెలిపారు . రహంతుల్లా పెన్నులు పంపిణీ చేయగా, వెంకటేశ్వరరాజు ఈ కార్యక్రమ నిర్వహణకు, భోజనంతో పాటు అన్ని ఖర్చులను పెట్టుకున్నాడు. ఇటువంటి వ్యక్తులు తమకు నాయకులుగా దొరకడం తమ అదృష్టమని సచివాలయ సిబ్బంది పేర్కొన్నారు.




# మొగిలిచర్లలో యువకుడిపై హత్యాయత్నం



లింగసముద్రం,
మండలం మొగిలిచర్ల గ్రామంలో సోమవారం ఓ యువకుడిపై హత్యాయత్నం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గోరంట్ల రాజేష్ ఇంటి నుండి బయటికి వస్తుండగా పోతులూరయ్య అనే వ్యక్తి పదునైన కత్తితో హఠాత్తుగా దాడి చేశాడు. రాజేష్ వీపుపై తీవ్రమైన గాయాలు కావడంతో అతనిని హుటాహుటిన కందుకూరు ఏరియా హాస్పిటల్ కి తరలించారు. పాత కక్షల నేపథ్యంలో పోతులూరయ్య పథకం ప్రకారం రాజేష్ పై హత్యాయత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని ముద్దాయి కోసం గాలిస్తున్నట్లు ఎస్ఐ నారాయణ తెలిపారు

# కొత్తపేట,మిట్టపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





గుడ్లూరు,
కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశానుసారం గుడ్లూరు మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ నందు ఎస్సీ కాలనీలో, మిట్టపాలెంలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జనిగర్ల నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ చిత్తారి మల్లికార్జున, యూనిట్ ఇంచార్జ్ మేకపోతుల రాఘవులు, ఎంపీటీసీ గోచిపాతల ప్రవంతి, గ్రామ పార్టీ అధ్యక్షులు, అమ్మనబ్రోలు గంగయ్య, మాజీ గ్రామపార్టీ అధ్యక్షులు, జాజుల కొండయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాటిపర్తి రామకృష్ణ, బుత్ ఇన్చార్జి పొదిలి వెంకటేశ్వర్లు, గ్రామ తెలుగుదేశం నాయకులుగోచిపాతల నరసింహ, మిట్టపాలెంలో జాజుల శ్రీనివాసులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొనుగుంట భారతి ఉత్తర క్రియల కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే



కావలి,
కావలి పట్టణం కో-ఆపరేటివ్ కాలనీకి చెందిన గోనుగుంట భారతి ఉత్తర క్రియల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆమెచిత్రపటానికి నివాళులర్పించారు.. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి,సేవన్ లయన్స్ సభ్యులు, తిరివీధి ప్రసాద్, దేవరకొండ శ్రీను, కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్, శ్రీరాం మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న పై దాడిని ఖండిస్తున్నాం.

## -బీసీ కుల సంఘాల ఐక్య వేదిక

జహీరాబాద్)
బీసీ ముద్దు బిడ్డ, రాష్టం లో బీసీ ల రాజ్యాధికారం కోసం నిరంతరం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న యం యల్ సి మల్లన్న పై న జరిగిన దాడిని జహీరాబాద్ బీసీ కుల సంఘాల ఐక్య వేదిక తీవ్రంగా ఖండించింది. ఇప్పుడిప్పుడే బీసీలు రాజకీయాలు చేస్తున్న తరుణం .రాష్టం లో ఎన్నో పార్టీలు ఉన్న ఎక్కువ శాతం ఉన్న బిసి లకు ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారు.ఓట్లన్నీ బిసిలవి సీట్లన్నీ వాళ్ళవి అయిపోతున్నాయి. బీసీల కష్టాలు తీరాలంటే బీసీ నే ముఖ్యమంత్రి ఉండాలి అయితేనే బీసీ ల కున్న అవసరాలు తీరుతాయి అనే ఉదేశ్యం తో రాష్ట్ర మంత తిరుగుతూ ఎన్నో వ్యయ ప్రాయసాలకు ఓర్చుకుంటు బిసిలను మమేకం చేస్తూ వారితో పాటు ఎస్సి, ఎస్టీ, మైనారిటీ లకు ఒక్కటి చేస్తూ రాజకీయాల్లో అందరూ క్రియ శీలంగా పాల్గొనాలి అని హిత బోధ చేస్తూ న్నా మల్లన్న పైన దాడి చేసి బిసి ఉద్దేమాని నీరు కార్చాలని చూస్తున్నారు.మల్లన్న పై దాడి కేవలం వ్యకి గతంగా కాదు? యావత్తు బిసి లపైనే దాడిగా జహీరాబాద్ బీసీ కుల సంఘాల ఐక్య వేదిక తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎవరెన్ని కుట్రలు చేసిన,ఎన్ని దాడులు చేసిన రాష్టం లో అధికారంలోకి వచ్చేది బిసి ల పార్టీనే అని బీసీ కోర్ కమిటీ సభ్యులు డా.పెద్దగొల్ల నారాయణ అన్నారు.ప్రభుత్వానికి చిత్త శు ద్ధి ఉంటే 42 శాతం బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కలిస్తాం అంటున్నారు. 42 శాతం బిసి బిల్లుకు ఆర్డినెన్స్ పాస్ చేస్తూ బిల్ పాస్ చేయించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి కోర్ కమిటీ సభ్యులు కొండాపురం నర్సింహులు, ఇమ్రాన్ ,విశ్వనాథ యాదవ్, కోట ధనరాజ్ గౌడ్ ,మహేష్ ముదిరాజ్, దశరత్,తదితరులున్నారు.

# గైని నర్సిములు ను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సూర్య ప్రకాష్ రెడ్డి

నాగలి గిద్ద )
నాగల్ గిద్ద మండల పరిధిలోని శేరి దామర్ గిద్దలో గైని నర్సిములు ను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ సూర్య ప్రకాష్ రెడ్డి.ఇటీవల గుండె నొప్పితో బాధపడి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందినారు. ఆరోగ్యం కుదుట పడ్డాక ఇంటికి వచ్చిన తరువాత విషయం తెలుసుకొని బిఆర్ఎస్ పార్టీ నాగల్ గిద్ద మండల్ సోషల్ మీడియా ఇంచార్జ్ సూర్య ప్రకాష్ రెడ్డి పరామర్శించినారు. అతని వెంట మాస్టర్ జగన్, మట్లకుంటే సంగమేశ్వర్, పెన్ గన్ న్యూస్ రిపోర్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

